# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాద్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 123 | పేజీలు : 08 | ఆదివారం | 10-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




2

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో
# సీబీఐ సోదాలు

ముంబైలో అనిల్ అంబానీ కార్యాలయాల్లో సీబీఐ సోదాలు

ముంబైలోని అనిల్‌కు సంబంధించిన 17 ప్రాంగణాల్లో సోదాలు

కంపెనీ డైరెక్టర్ల నివాసాలు, మధ్యవర్తిత్వం వహించిన సంస్థల కార్యాలయాల్లో సోదాలు

ఒకే చిరునామా నుంచి పలు మధ్యవర్తి కంపెనీలు పనిచేసినట్లు గుర్తించిన సీబీఐ



2

# వెనుక ఒవైసీ ఉన్నారు

నాసిక్ టీసీఎస్ వ్యవహారం వెనుక ఒవైసీ ఉన్నారు: రాజాసింగ్

టీసీఎస్ కేసు ఒక భారీ కుట్ర అన్న రాజాసింగ్

ఉగ్రమూలాలు ఉన్న అంశాల్లో ఎవరినీ వదిలిపెట్టకూడదని వ్యాఖ్య

ఒవైసీతో దోస్తీ కొనసాగిస్తే రేవంత్ కెరీర్‌కు ముప్పు తప్పదని హెచ్చరిక



2

# నేడు ట్రాఫిక్ ఆంక్షలు

మోదీ పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు: పోలీస్ కమిషనర్

2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు

సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం

మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 వరకు అమల్లో ట్రాఫిక్ ఆంక్షలు

## ముఖ్యమంత్రిగా
# ప్రమాణస్వీకారం

♦ బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సువేందు అధికారి ♦ అట్టహాసంగా జరిగిన సువేందు అధికారి ప్రమాణస్వీకారం ♦ హాజరైన మోదీ, అమిత్ షా, చంద్రబాబు తదితర నేతలు ♦ సువేందు కేబినెట్ మంత్రులుగా పలువురి ప్రమాణస్వీకారం

హైదరాబాద్ పల్స్,డెస్క్

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఒక సుదీర్ఘ నిరీక్షణకు శనివారం తెరపడింది. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి ఒకప్పుడు అత్యంత సన్నిహితుడిగా, ఆమె రాజకీయ వ్యూహాల్లో కీలక పాత్ర పోషించిన సువేందు అధికారి...శనివారం అదే బెంగాల్ గడ్డపై ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.



2

## బండి సంజయ్ కుమారుడిపై
# పోక్సో కేసు నమోదు




2

♦ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, ఓ బాలిక పరస్పరం కేసులు

♦ బాలిక బ్లాక్‌మెయిల్ చేస్తూ, మానసికంగా వేధిస్తుందంటూ బండి భగీరథ్ ఫిర్యాదు

♦ కేసులు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

## ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే
# ప్రయత్నం చేస్తున్నాం

### సీఎం రేవంత్ రెడ్డి

♦ ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళ్లు ఎదుర్కోవాలి: సీఎం రేవంత్ రెడ్డి

♦ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

♦ హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ప్రకటన

♦ రాష్ట్రాన్ని 3భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని వెల్లడి



2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం ఆధునీకరణ, పట్టణీకరణతో భవిష్యత్‌లో మరిన్ని కొత్త సవాళు ఎదుర్కోవాలని తెలిపారు. మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నాం హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని, సిగ్నల్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దే ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ మాత్రమే సరిపోదని మల్టీ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం

# తమిళనాడు సీఎంగా విజయ్

నేడు ప్రమాణ స్వీకారం

♦ శనివారం తమిళనాడు రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు

♦ టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించిన వీసీకే, ఐయూఎంఎల్

♦ 120 సీట్ల బలంతో గవర్నర్ ను కలిసిన విజయ్

♦ విజయ్ తో భేటీ కోసం కేరళ పర్యటన రద్దు చేసుకున్న గవర్నర్

♦ నేడు చెన్నై నెహ్రూ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ పల్స్,డెస్క్

తమిళ రాజకీయాల్లో కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధినేత విజయ్, తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేందుకు మార్గం సుగమమైంది. నేడు(ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.శనివారం చోటుచేసుకున్న నాటకీయ పరిణామాల మధ్య,

2



## పనివేళలపై మంత్రి
# పొంగులేటి ఆదేశం



2

భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం

భారీగా హెచ్చతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలని సూచన

పని వేళలను సవరించాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన

# మోదీకి కవిత బహిరంగ లేఖ

♦ తెలంగాణ ప్రయోజనాల కోసం నాలుగు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి

♦ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని విజ్ఞప్తి

♦ ఓబీసీ ఉపకోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లు తిరిగి ప్రవేశపెట్టాలన్న కవిత



2

# బీజేపీని ఓడించేందుకు విపక్షాలన్నీ ఏకం కావాలి

♦ బీజేపీని వ్యతిరేకించే విద్యార్థి సంఘాలు ♦ స్వచ్ఛంద సంస్థలు పోరాటంలో భాగస్వాముల ♦ బీజేపీయే మాకు మొదటి శత్రువు ♦ ఆ పార్టీని ఎదుర్కొనేందుకు ఎవరితోనైనా చర్చలకు సిద్ధం ♦ మమత

హైదరాబాద్ పల్స్,డెస్క్

బంగాల్‌లో తొలిసారి అధికారంలోకి వచ్చిన బీజేపీని ఓడించేందుకు విపక్షాలన్నీ ఏకం కావాలని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలే కాకుండా బీజేపీని వ్యతిరేకించే విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా కాళీఘాట్‌లో ఉన్న తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో మమత పాల్గొన్నారు. బీజేపీయే తమకు మొదటి శత్రువని, ఆ పార్టీని ఎదుర్కొనేందుకు ఎవరితోనైనా చర్చలు జరిపేందుకు తాను



2


# ఒక్క రోజులోనే బంధం తెంచుకుంది

♦ ఒక్క రోజులోనే డీఎంకేతో బంధాన్ని తెంచుకుని కాంగ్రెస్ వెళ్లిపోయింది

♦ టీవీకేకు మద్దతిచ్చిన కాంగ్రెస్ పై స్టాలిన్ అసహనం

♦ వెంట నిలిచిన మిత్రపక్షాలకు ప్రత్యేక కృతజ్ఞతలు

♦ కొత్త ప్రభుత్వం పాత పథకాలు కొనసాగించాలని విజ్ఞప్తి



2

హైదరాబాద్ పల్స్,డెస్క్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందించారు. ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో, తమిళగ వెట్రి కళగం (టీవీకే)

# ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

మొదటి పేజీ తరువాయి

కమ్యూనిస్టుల కోటను బద్దలు కొట్టిన మమత దగ్గరే రాజకీయ ఓనమాలు నేర్చుకుని, చివరకు ఆమెనే ఓడించి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడం ఒక పక్కా పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది.సువేందు అధికారి ప్రస్థానం నిజంగానే అద్భుతమని చెప్పొచ్చు. నందిగ్రామ్, భవానీపూర్ ఉద్యమాల్లో మమతకు వెన్నెముకగా నిలిచిన ఆయన, నేడు ఆమె కూర్చున్న కుర్చీలోనే ముఖ్యమంత్రిగా ఆసీనులయ్యారు. బెంగాల్ ఓటర్లు ఆయనకు పట్టం కట్టడం ద్వారా రాష్ట్రంలో ఒక కొత్త శకానికి నాంది పలికారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు పలువుకు అగ్ర నేతలు స్వయంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

తొలి కేబినెట్ – కీలక నేతలు:

ముఖ్యమంత్రితో పాటు బీజేపీలోని కీలక నేతలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. సువేందు అధికారి టీమ్‌లో ఉన్న ముఖ్యమైన నేతలు వీరే...

దిలీప్ ఘోష్: బెంగాల్ బీజేపీ బలోపేతంలో కీలక పాత్ర పోషించిన నేత.

అగ్నిమిత్ర పాల్: పార్టీలో చురుకైన నాయకురాలు.

నిశిత్ ప్రామాణిక్: యువ నాయకత్వానికి నిదర్శనం.వీరితో పాటు క్షుదీరామ్ తుడు, అశోక్ కీర్తనియా వంటి నేతలు కూడా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

# అనిల్ అంబానీ కార్యాలయాల్లో సీబీఐ సోదాలు

మొదటి పేజీ తరువాయి

రిలయన్స్ అనిల్ ధీరూబాయ్ అంబానీ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి చెందిన కార్యాలయాల్లో సీబీఐ సోదాలు నిర్వహిస్తోంది. అనిల్ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీలైన రిలయన్స్ టెలికాం లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లపై నమోదైన కేసులకు సంబంధించి ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బ్యాంకు మోసం కేసులో ముంబైలో అనిల్ అంబానీకి సంబంధించిన 17 ప్రాంగణాల్లో సోదాలు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది.కంపెనీల డైరెక్టర్ల నివాసాలు, మధ్యవర్తిత్వం వహించిన సంస్థల కార్యాలయాల్లో కూడా సోదాలు జరుపుతున్నట్లు సీబీఐ అధికారులు తెలిపారు. ఒకే చిరునామా నుంచి పలు మధ్యవర్తి కంపెనీలు పనిచేస్తున్నట్లు గుర్తించామని, దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల మోసాలకు పాల్పడినట్లు ప్రభుత్వరంగ బ్యాంకులు, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అనిల్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్‌పై ఏడు కేసులు నమోదయ్యాయి.

# తమిళనాడు సీఎంగా విజయ్

మొదటి పేజీ తరువాయి

విజయ్ చెన్నైలోని లోక్‌భవన్‌లో ఇన్‌చార్జ్ గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌తో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 120 మంది సభ్యుల మద్దతు తనకు ఉందని, ఇందుకు సంబంధించిన లేఖలను ఆయన గవర్నర్‌కు సమర్పించారు. విజయ్‌తో భేటీ కోసమే గవర్నర్ తన కేరళ పర్యటనను రద్దు చేసుకోవడం గమనార్హం. ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి విజయ్ గవర్నర్‌ను కలవడం ఇది నాలుగోసారి.తమిళనాడు అసెంబ్లీలో మొత్తం 234 స్థానాలు ఉండగా, ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది సభ్యుల మద్దతు (మ్యాజిక్ ఫిగర్) అవసరం. ప్రస్తుతం టీవీకే బలం 120కి చేరడంతో, విజయ్ ముఖ్యమంత్రి కావడం లాంఛనమే అయింది. ఇవాళ వీసీకేతో పాటు ఐయూఎంఎల్ కూడా టీవీకే పార్టీకి మద్దతు ప్రకటించడం విశేషం.విజయ్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించేందుకు అన్ని అడ్డంకులు తొలగిపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా టీవీకే శ్రేణులు, అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. పలుచోట్ల బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# వెనుక ఒవైసీ ఉన్నారు

మొదటి పేజీ తరువాయి

మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ కేసులో నిదాఖాన్ అరెస్ట్ తర్వాత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కేసును కేవలం ఒక వ్యక్తిగత నేరంగా కాకుండా, ఒక భారీ కుట్రగా ఆయన అభివర్ణించారు.నాసిక్ టీసీఎస్ కుట్ర వెనుక ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ హస్తం ఉందని రాజాసింగ్ సంచలన ఆరోపణ చేశారు. దేశ భద్రతకు ముప్పు కలిగించే ఇలాంటి ఉగ్రవాద మూలాలున్న అంశాల్లో ఎవరినీ వదిలిపెట్టకూడదని ఆయన అన్నారు. వీరిద్దరినీ వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఒవైసీ సోదరులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దోస్తీని కొనసాగిస్తే, ఆయన రాజకీయ కెరీర్‌కు ముప్పు తప్పదని హెచ్చరించారు. గతంలో ఒవైసీలతో సన్నిహితంగా ఉన్న నాయకులు ఎలా నష్టపోయారో గుర్తుంచుకోవాలని సూచించారు.కేవలం ఇతర పార్టీలకే కాకుండా, బీజేపీ నేతలకు కూడా ఆయన ఒక స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా బీజేపీ నేతలు ఒవైసీని రహస్యంగా కలిస్తే అది పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధమని, అలాంటి పనులకు దూరంగా ఉండాలని ఆయన కోరారు.

# ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

ఉందని చెప్పారు. పార్కింగ్ ఇబ్బందులు అధిగమించేందుకు మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు.

**అభివృద్ధిని 3 భాగాలుగా విభజించుకున్నాం**

తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ అనే త్రీ లెవెల్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రెర్‌గా అభివృద్ధిని 3 భాగాలుగా విభజించుకున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు క్యూర్ ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు. ఓఆర్ఆర్ బయట, ఆర్ఆర్ఆర్ లోపల ఉన్న ప్యూర్ ఏరియాను తయారీ రంగంగా గుర్తించామని, ఆర్ఆర్ఆర్ బయట ఉన్న రెర్ ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని వెల్లడించారు.

**ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి, సంస్కృతికి అనుసంధానించబోతున్నామని అన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని వెల్లడించారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని పేర్కొన్నారు.

## పనివేళలపై మంత్రి

# పొంగులేటి ఆదేశం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

# నేడు ట్రాఫిక్ ఆంక్షలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో నేడు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి వెల్లడించారు. పరేడ్ మైదానంలో నిర్వహించనున్న సభను ప్రశాంతంగా నిర్వహించడానికి దాదాపు 2,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభా ప్రాంగణానికి డ్రోన్లు, కెమెరాలు, బ్యాగులను తీసుకురావడంపై నిషేధం విధించినట్లు చెప్పారు.బహిరంగ సభ దృష్ట్యా నేడు మధ్యాహ్నం గం.1 నుంచి రాత్రి గం.9 వరకు పరేడ్ మైదాన పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని సూచించారు. రోడ్ల మీద ఎక్కడైనా వాహనాలను పార్కింగ్ చేస్తే వాటిని వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు.ప్రధాని సభకు వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 12 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. వాహనదారులు పార్కింగ్ ప్రదేశాలను సులభంగా గుర్తించేందుకు వీలుగా అక్కడ క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రద్దీ దృష్ట్యా వాహనదారులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.

# ఒక్క రోజులోనే బంధం తెంచుకుంది

మొదటి పేజీ తరువాయి

నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒక్క రోజులోనే డీఎంకేతో బంధాన్ని తెంచుకుని కాంగ్రెస్ పార్టీ వెళ్లిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "నా ప్రాణంలో ప్రాణంగా కలసిపోయిన ప్రియమైన సోదరులకు, నా ప్రాణ సమానులైన తమిళ ప్రజలకు నా ప్రేమపూర్వక నమస్కారాలు.ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన తర్వాత జరుగుతున్న పరిణామాలను మీరు చూస్తూనే ఉన్నారు. ఏ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ రాని విధంగా శాసనసభ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయిలో ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) నేతృత్వంలోని లౌకిక ప్రగతిశీల కూటమికి సీట్లు రానప్పటికీ, మనం చెప్పుకోదగ్గ ఓట్లను సాధించాం. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు తాము అడ్డంకిగా ఉండబోమని, డీఎంకే నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందని నేను ఇదివరకే మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పాను.ఆ తర్వాత, నా అధ్యక్షతన జరిగిన శాసనసభ్యుల సమావేశంలో, తుది నిర్ణయం తీసుకునే బాధ్యతను నాకే అప్పగించారు. "పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ ముఖ్య నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాను" అని ఆ సమావేశంలో వారికి తెలిపాను. ప్రభుత్వం ఏర్పాటుకు ఎవరికీ మెజారిటీ రాని ఈ పరిస్థితుల్లో, చాలా మంది ప్రత్యామ్నాయ ఆలోచనలు చెప్పారు. నా వరకు, మిత్రపక్షాలు ఏ నిర్ణయం తీసుకున్నా వారి నిర్ణయాన్ని గౌరవించి, సమన్వయంతో పనిచేసి, స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. మరో ఎన్నికలకు దారితీయకూడదన్నదే నా అభిప్రాయం."ప్రస్తుత సంక్షోభాన్ని నివారించేందుకు, మేము తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి మద్దతు ఇస్తున్నప్పటికీ, విధానపరంగా డీఎంకే నేతృత్వంలోని లౌకిక ప్రగతిశీల కూటమిలోనే కొనసాగుతాం" అని మా కూటమిలోని మిత్రపక్షాలు ప్రకటించడాన్ని నేను స్వాగతిస్తున్నాను.కూటమి తరఫున పోటీ చేసి గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపేందుకు అన్నా అరివాలయంకు రాలేదు. ఒకే రోజులో డీఎంకేతో బంధాన్ని తెంచుకుని కాంగ్రెస్ పార్టీ వెళ్లిపోయింది. అదే సమయంలో, కమ్యూనిస్ట్ నాయకులు, కామ్రేడ్ షణ్ముగం, కామ్రేడ్ వీరపాండియన్, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ "తమిళనాడు హక్కుల కోసం, ప్రజల సంక్షేమం కోసం డీఎంకేతో కలిసి పోరాడతాం" అని ప్రకటించి స్నేహ భావాన్ని ప్రదర్శించారు. ఇది విధానాలలో బలంగా ఉన్న డీఎంకేపై వారికి ఉన్న నమ్మకాన్ని చూపుతుంది.ఈ అత్యంత కీలకమైన, క్లిష్ట సమయంలో మా వెంట నిలిచిన మిత్రపక్ష నేతలు ప్రొఫెసర్ అయ్య కాదర్ మొహిదీన్, అన్న వైగో, సోదరి ప్రేమలత విజయకాంత్, ప్రొఫెసర్ జవాహిరుల్లా, సోదరులు ఈశ్వరన్, తమీమున్ అన్సారీతో సహా అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి నిబద్ధతకు ఎలాంటి కృతజ్ఞతలు, ప్రశంసలు అయినా సరిపోతాయి.గత ఐదేళ్లలో తమిళనాడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రాన్ని సుసంపన్నం చేశాం. ఎన్నో పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా చేశాం. దూరదృష్టి, ప్రణాళికతో కూడిన ఆ పథకాలను ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం కూడా కొనసాగించాలన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. మహిళలు, యువత, విద్యార్థులు, పిల్లలు, అణగారిన వర్గాలు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉద్దేశించిన అన్ని పథకాలను కొనసాగిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొత్త ప్రభుత్వం పనిచేయాలని కోరుకుంటున్నాను.ఏర్పడబోయే కొత్త ప్రభుత్వానికి మరోసారి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ స్టాలిన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# మోదీకి కవిత బహిరంగ లేఖ

మొదటి పేజీ తరువాయి



ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు (మే 10) తెలంగాణలో పర్యటించనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, దేశంలో సామాజిక న్యాయ సాధనకు సంబంధించిన నాలుగు కీలక అంశాలను తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

తెలంగాణ ప్రజలకు, భారతదేశంలో విస్తృత సామాజిక న్యాయ సాధనకు అత్యంత కీలకమైన నాలుగు విషయాలను ఒక బాధ్యత కలిగిన పౌరురాలిగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు.

- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీటి పారుదల పథకానికి జాతీయహోదా కల్పించాలని కోరారు.
- 2027 జనాభా లెక్కలలో ప్రత్యేక ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని విజ్ఞప్తి చేశారు.
- ఓబీసీ ఉప కోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు.
- తెలంగాణలో వెనుకబడిన తరగతుల బిల్లులకు రాష్ట్రపతి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ లేఖలో కోరారు.

జలభద్రత, డేటా ఆధారిత న్యాయం, లింగ సమానత్వం, రాజ్యాంగ రక్షణలు అనే నాలుగు మూలస్తంభాలను పరిష్కరించడం మన దేశ సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంలో ఎంతగానో దోహదపడుతుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. తాను సూచించిన అభ్యర్థనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీని ఓడించేందుకు విపక్షాలన్నీ ఏకం కావాలి

మొదటి పేజీ తరువాయి

సిద్ధంగా ఉన్నట్లు మమతా తెలిపారు.ఎన్నికల ఫలితాల తర్వాత బంగాల్ వ్యాప్తంగా టీఎంసీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని మమత ఆరోపించారు. బీజేపీ శ్రేణుల్లోకి సంఘ విద్రోహ శక్తులు ప్రవేశించాయని, రాష్ట్రవ్యాప్తంగా వారు అరాచకాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో విజయం సాధించిన రోజు నుంచే తమకు కేటాయించిన భద్రతను బీజేపీ ఉపసంహరించుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. బంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం దేశవ్యాప్తంగా ఉన్న విపక్ష నేతలు తనకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారన్న మమతా, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి రోజే టీఎంసీ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తుందని స్పష్టం చేశారు.

ఓటమిని అంగీకరించిన మమత

బంగాల్? అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్న మమత, ఎట్టకేలకు తన పరాజయాన్ని అంగీకరించారు. రాష్ట్రంలో బీజేపీ సర్కారు కొలువుదీరిన నేపథ్యంలో ఆమె తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. మే 4 వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఓటమిపాలైన మమత, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇటీవల మమత ఆరోపించారు. అయితే, మే 7వ తేదీతో అసెంబ్లీ గడువు పూర్తైన నేపథ్యంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి దానిని రద్దు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. దీంతో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరడానికి మార్గం సుగమం అయ్యింది. మరోవైపు, శనివారం బంగాల్ సీఎంగా బీజేపీ నేత సువేందు అధికారి ప్రమాణం చేశారు. దీంతో దీదీ తన ఎక్స్ బయోను అప్‌డేట్ చేశారు. 'అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్, బంగాల్ ముఖ్యమంత్రి (15, 16, 17వ విధానసభ)' అని మార్చుకున్నారు.కొద్దిరోజుల క్రితం, బంగాల్‌లో తాము బీజేపీతో పోరాడలేదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘంతో పోరాడామని మమత వ్యాఖ్యానించారు. తన జీవితంలో ఇలాంటి ఎన్నికలను ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. తాను సీఎం పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదన్నారు. ప్రజాతీర్పు వల్ల కాకుండా, కుట్ర కారణంగానే తాము ఓడిపోయామని మమత అన్నారు. ఫలితాల అనంతరం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్ తదితర నేతలు తనకు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారని ఆమె పేర్కొన్నారు. అంతేకాదు, ఇకపై ఇండి కూటమి బలోపేతానికి కృషి చేస్తానని మమత చెప్పారు.

# బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, ఓ బాలిక పరస్పరం పోలీస్ స్టేషన్‌లలో కేసు పెట్టుకున్నారు. కొందరు మిత్రుల ద్వారా పరిచయమైన బాలిక డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేస్తూ, మానసికంగా వేధిస్తుందంటూ నిన్న సాయంత్రం బండి సంజయ్ కుమారుడు భగీరథ్ బాలిక, ఆమె తల్లిదండ్రులపై కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భగీరథ్ వాంగుల్మం ఆధారంగా పోలీసులు ఎఫ్?ఐఆర్? నమోదు చేశారు. అటు బాలిక నిన్న రాత్రి మల్కాజ్‌గిరి జిల్లా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో భగీరథ్‌పై ఫిర్యాదు చేసింది.డిసెంబర్ 31వ తేదీన మొయినాబాద్ లోని ఓ ఫంక్షన్ హాల్‌లో తనపట్ల భగీరథ్ అసభ్యంగా ప్రవర్తించినట్లు పేర్కొంది. ఈ మేరకు పోక్సో చట్టం కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారు. స్నేహితులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న సమయంలో ఘటన జరిగినట్లు ఫిర్యాదులో బాలిక తెలిపింది. ఇరుపక్షాలపై కేసులు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు

# నిమ్జ్ పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, సంగారెడ్డి ప్రతినిధి :** జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్) పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. వీరారెడ్డితో కలిసి జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిమ్జ్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసేకరణ, భూముల అభివృద్ధి, పెండింగ్ సమస్యలు, ఫెన్సింగ్ పనులు, రోడ్లు, విద్యుత్, నీటి సదుపాయాలపై అధికారులతో చర్చించారు. అంతకుముందు నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్ ఇప్పటివరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి పనులు ఆలస్యం కాకుండా చూడాలని సూచించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్మెంట్‌ను పెంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిమ్జ్ ప్రాజెక్ట్ రాష్ట్ర అభివృద్ధికి కీలకమైందని, పరిశ్రమలు ఏర్పడితే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, సేకరించిన భూముల చుట్టూ పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించి మౌలిక సదుపాయాల పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీరారెడ్డి, జోనల్ మేనేజర్ విఠల్, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఆర్డీఓ దేవూజ, తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, నారాయణఖేడ్ :** శనివారం నాడు సిర్గాపూర్ మండలం కేంద్రంలో వ్యవసాయ సహకార పరిమితి సంఘం మరియు ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందన్నారు. గ్రేడ్-ఏ రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2389, సాధారణ రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రైతులు ఎలాంటి మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తూకం, హమాలి, తరలింపు తదితర అన్ని సౌకర్యాలు కేంద్రంలో అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రావు పాటిల్, యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మహేశ్వర్ సెట్, శంకరయ్య స్వామి, పిరప్ప మాజీ ఎంపీటీసీ, కృష్ణ, జైరాజ్, కిషోర్ యూత్ కాంగ్రెస్ నాయకులు, జమీల్, విఠల్, అశోక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సహకార సంఘం ప్రతినిధులు, ఐకెపి సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# దళిత నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అబ్జర్వర్ గా ఎల్. వెంకట నరసయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09 :** బుధవారం గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబంధించిన ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కమిటీలను రద్దు చేసిన కవంపల్లి సత్యనారాయణ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా ఎల్ వెంకట నరసయ్యను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. అబ్జర్వర్ గా నియమించబడ్డ ఎల్ వెంకట నరసయ్య మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నియమించినందుకు డాక్టర్ సత్యనారాయణ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ అభ్యర్థుల ఎంపిక విషయంలో తగు జాగ్రత్తలు పాటించి నియోజకవర్గాల ఎమ్మెల్యేలను, సీనియర్ నాయకులను, జిల్లా ప్రెసిడెంట్లను సంప్రదించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని చైర్మన్ అభ్యర్థుల బయోడేటాలను తీసుకొని స్టేట్ చైర్మన్ కి అందజేయడం జరుగుతుందని జిల్లా చైర్మన్ ల అభ్యర్థులు ఈ లక్షణాలు కలిగి ఉండాలి ప్రతిపక్ష పార్టీలను ఎదిరించి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం బహిరంగ సభలో ఒక సవాళ్లు విసిరారు బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా రానివ్వను అని సీఎం రేవంత్ రెడ్డి సవాళ్ని మనం అందరం మన సొంత సవాలుగా తీసుకొని దళిత కాంగ్రెస్ అంటే రాష్ట్రంలో గాని దేశంలో గాని వెన్నుముకలాగా ఉంటుందని అలాగే మనం పని చేయాలని జిల్లా చైర్మన్గా ఎంపిక అయిన వ్యక్తులు మండల కమిటీల్ని ఏర్పాటు చేసి బూతు కమిటీలు వేసి ప్రతి బూతు నుంచి 300 దళిత కాంగ్రెస్ ఓట్లు వేయించే విధంగా కష్టపడాలని అలాంటి అభ్యర్థులను జిల్లా చైర్మన్గా రావాలనేది మా కోరిక అని జిల్లా చైర్మన్ కావాలనుకునే వ్యక్తులు దరఖాస్తు చేసే డేట్ ని రెండు రోజుల్లో ప్రకటిస్తాము జిల్లా వ్యాప్తంగా అభ్యర్థులు జిల్లా చైర్మన్ కోసం వారి బయోడేటాలను తమకు అందజేయవలసిందిగా ఆయన తెలిపారు.

# రిజిస్టర్డ్ అగ్రిమెంట్ లేకున్నా హక్కులుంటాయ్
# హోమ్‌బయర్లకు అండగా తెలంగాణ రేరా కీలక తీర్పు



హైదరాబాద్‌లో ఆలస్యమవుతున్న ఓ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ రేరా సంచలన తీర్పు వెలువరించింది. రిజిస్టర్డ్ సేల్ అగ్రిమెంట్ లేనంత మాత్రాన హోమ్‌బయర్లు తమ హక్కులను కోల్పోరని స్పష్టం చేసింది. గణనీయంగా డబ్బు చెల్లించి, ఫ్లాట్లను కేటాయించుకున్న వారు 'అలాటీ'లుగానే పరిగణించబడతారని, వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత డెవలపర్‌పై ఉందని తేల్చిచెప్పింది. హైదరాబాద్ కొంపల్లిలో ఓ సంస్థ నిర్మిస్తున్న ప్రాజెక్టులో ఫ్లాట్లు కొనుగోలు చేసిన పలువురు బాధితులు రేరాను ఆశ్రయించారు. 2020-22 మధ్య ఫ్లాట్లు బుక్ చేసుకున్నామని, రెండు, మూడేళ్లలో ఇస్తామన్న డెవలపర్ ఐదేళ్లు గడిచినా నిర్మాణం పూర్తి చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్మాణం నెమ్మదిగా సాగుతోందని, డబ్బు వాపసు అడిగినా ఇవ్వడం లేదని వాపోయారు. ఈ ఫిర్యాదులపై విచారణ సందర్భంగా డెవలపర్ తన వాదన వినిపించారు. కొందరు కొనుగోలుదారులతో అధికారికంగా సేల్ అగ్రిమెంట్లు లేనందున వారు అలాటీలు (ఫ్లాట్ అలాట్ మెంట్ పొందినవారు) కాదని పేర్కొన్నారు. మరికొన్ని ఒప్పందాలు అసంపూర్తిగా ఉన్నాయని, ఇంకొందరు పెట్టుబడిదారులు మాత్రమేనని, ఇది సివిల్ వివాదం కిందకు వస్తుందని వాదించారు. డెవలపర్ వాదనలను తెలంగాణ రేరా తోసిపుచ్చింది. రేరా చట్టంలోని సెక్షన్ 2(ఎ) ప్రకారం, డబ్బు చెల్లించిన రసీదులు, అలాట్‌మెంట్ పత్రాలు ఉన్నందున వారంతా అలాటీలేనని స్పష్టం చేసింది. రిజిస్టర్డ్ ఒప్పందం లేకపోవడం హక్కులను నిరాకరించడానికి కారణం కాదని తేల్చిచెప్పింది. వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసి, 30 రోజుల్లో దశలవారీగా నిర్మాణ షెడ్యూల్‌ను కొనుగోలుదారులకు అందించాలని ఆదేశించింది. అనుమతులు లేకుండా నిర్మించిన ఫ్లోర్లలోని వారికి 30 రోజుల్లోగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా ప్రత్యామ్నాయ ఫ్లాట్లు కేటాయించాలని, లేనిపక్షంలో పూర్తి డబ్బు వాపసు చేయాలని తీర్పులో పేర్కొంది. బుకింగ్ సమయంలో ఇచ్చిన 36 నెలల గడువుకు చట్టబద్ధమైన ప్రాధాన్యత ఉంటుందని రేరా నొక్కిచెప్పింది. ఈ తీర్పు, నమోదు కాని ఒప్పందాలను సాకుగా చూపి తప్పించుకోవాలనుకునే డెవలపర్లకు చెక్ పెడుతూ, హోమ్‌బయర్ల హక్కులకు మరింత బలాన్ని చేకూర్చింది.

## భూపతి రామయ్యకు నివాళులర్పించిన
# జూకంటి ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ప్రజా అక్షరం దినపత్రిక**
ఎడిటర్ సీనియర్ జర్నలిస్టు భూపతి శ్రీనివాస్ తండ్రి భూపతి రామయ్య మరణించగా శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ బూరుగుపల్లి గ్రామంలో భూపతి రామయ్య మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామయ్య జీవించి ఉన్నంతకాలం నీతి, నైతికతతో విలువలతో కూడిన జీవనం గడిపారన్నారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ నేత మొత్కుపల్లి నవీన్ కుమార్, క్రైస్తవ మత పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# దళారుల వడ్లు కొంటూ, ఐకెపి ధాన్యం ఆలస్యంగా దిగుమతి

## రైస్ మిల్లర్ల తీరుపై బిజెపి ఆగ్రహం ఆందోళన





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** దళార్ల ధాన్యం కొంటూ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి లారీల ద్వారా వచ్చిన ధాన్యశీ బస్తాలను దిగుమతి చేసుకోకుండా మూడు రోజులపాటు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైస్ మిల్ యజమానుల తీరును విమర్శిస్తూ బిజెపి ఆధ్వర్యంలో శనివారం రాజపేటలో ఆందోళన చేపట్టారు. రాజపేట లోని మణికంఠ పారాబైల్డ్ రైస్ మిల్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు రైస్ మిల్ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేసి నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ వల్లపు ప్రదీప్ ఆందోళనకారకులకు నచ్చజెప్పి సమస్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రైస్ మిల్ యాజమాన్యం తీరు మారకపోతే రైస్ మిల్ కు తాళం వేసి నిరాహార దీక్ష చేపట్టి రైతులకు న్యాయం చేస్తామని రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మెండు భగవాన్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్, గాండ్ల నర్సింగరావు, కుమ్మరి లక్ష్మణ్, బూరుగు శేఖర్ రెడ్డి, సాధనబోయిన శంకర్, చిగుళ్ల బీరయ్య, మార్కశివ, గవ్వల అనిల్ కుమార్, ఐరేణి శ్రీధర్, కుంట కరుణాకర్ రెడ్డి, సంగేమ్ వేణు గోపాల్ తదితరులున్నారు.

# కామ్రేడ్ నూర్జహన్ జీవితం స్ఫూర్తిదాయకం

## సీపీఎం రాష్ట్ర నాయకురాలు టి.జ్యోతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పల్లెర్ల, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కార్మికోద్యమ నాయకురాలు కామ్రేడ్ నూర్జహన్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆమె మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి, జిల్లా కార్యదర్శి ఎండి జాహింగీర్ లు మాట్లాడుతూ..... పల్లెర్ల గ్రామంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర మాజీ అధ్యక్షులు వేముల ఆనంద్ జీవిత సహచరి కామ్రేడ్ నూర్జహాన్ సంతాప సభ సీపీఎం సీనియర్ నాయకులు వంటిపెంటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. త్యాగం, ఆశయం, ప్రజలపై అచంచలమైన విశ్వాసంతో ఉద్యమాల్లో సమరశీలగా ముందు వరుసలో నిలబడిన ధీర వనిత ఆమె లేని లోటు పుడ్చలేనిది అని అన్నారు. ఈ సంతాప సభలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు, పెద్ది వెంకట్రాములు ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహా, జక్కిడి నర్సింహా రెడ్డి, ఈర్లపల్లి ముత్యాలు, నాగటి మారన్న, ప్రజా వాగ్గేయకారులు లిచింతల యాదగిరి, కాకం అంజన్న, పాటల వెంకన్న, చంద్రమౌళి, అమరావతి, శివ, రాము, కామ్రేడ్ నూర్జహన్ పై నివాళి గీతాలు ఆలపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గూడూరు అంజిరెడ్డి, సంగు నరేందర్, గడ్డం వెంకటేష్, మండల నాయకులు వేముల భిక్షం, గోవర్ధన్, నాగయ్య బుగ్గయ్య, యాదిరెడ్డి, రాంరెడ్డి, హమీద్, స్వామి, సదానంద్, దయానంద్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఇంటి పనివారి వివరాలు పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి : ఎస్పీ నితికా పంత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఇంటి యజమానులు తమ ఇళ్లలో పనిచేసే వంట మనుషులు, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు, సహాయకుల పూర్తి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఎస్పీ నితికా పంత్ సూచించారు. అద్దెకు గదులు ఇచ్చే యజమానులు కూడా అద్దెదారుల వివరాలను పోలీసులకు తెలియజేసి వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. భద్రతా సమస్యలు, అనుమానాస్పద ఘటనలు నివారించేందుకు ఈ చర్యలు అవసరమన్నారు.

# లోయర్ డ్యామ్ మరమ్మతులకు రూ.50 లక్షలు మంజూరు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈజ్గాం విలేజ్ నంబర్-4లో రైతు వారోత్సవాల్లో భాగంగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు లోయర్ డ్యామ్‌ను పరిశీలించారు. డ్యామ్ షటర్లు, సైఫాన్ మరమ్మతులకు తక్షణం రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి, వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.కుమురం భీమ్ అడ ప్రాజెక్టు కాలువ భూసేకరణ కోసం రూ. 5 కోట్లు విడుదల చేయించామని, వచ్చే వానాకాలానికి కాగజ్‌నగర్ మండలానికి సాగునీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,



ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని యాదగిరిగుట్టలో బైక్ ర్యాలీ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
ఆదివారం పరేడ్ గ్రౌండ్ లో జరుగుతున్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని శనివారం రోజు యదగిరిగుట్ట పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం హాజరవడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసరి మల్లేశం మాట్లాడుతూ... దేశంలో 3వ సారి బిజెపి అధికారం లోకి వచ్చాక మోడీ మన రాష్ట్రానికి రావడం తొలిసారి భారతదేశ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలబెట్టిన ఘనత మోడీ కి చెందుతుంది భారతదేశం అంతట కాషాయం చేయాలని దాదాపు అన్ని రాష్ట్రాల్లో బిజెపి పాగా వేస్తుంది మొన్న జరిగినటువంటి ఎన్నికల్లో కూడా మోడీ మార్క్ రాజకీయం మరొకసారి బయటపడింది ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి అన్ని రాష్ట్రాల్లో బిజెపి కావాలని కోరుకుంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడానికి మోడీ హైదరాబాదు కు వస్తున్నారు. కావున కులమత ప్రాంతం పార్టీ బేధం లేకుండా మోడీ సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు శ్యాంసుందర్, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, మందోజు నరేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మహేష్, కార్యదర్శిలు ఆవుల సత్యనారాయణ, దొమ్మట ప్రభాకర్, సీనియర్ నాయకులు బెలిదే అశోక్, శంకర్, నవీన్, బోడ సురేష్, బుచ్చిబాబు, బండి మహేష్, ఆకుల దేవేందర్, రమేష్ , వంశీ, శ్రీనాథ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

# విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెంపుకు ఉచిత వెయిట్‌లిఫ్టింగ్ శిబిరం

**ప్రభుత్వ వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**డోర్నకల్ మండలం అమ్మపాలెంలో వెయిట్‌లిఫ్టింగ్ శిక్షణ ప్రారంభం**




**హైదరాబాద్ పల్స్, మే 09, డోర్నకల్ ప్రతినిధి :**
విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు వేసవి క్రీడా శిబిరాలను నిర్వహిస్తోందని వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్, జిల్లా కార్యదర్శి కొత్త రాంబాబు పేర్కొన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వెయిట్‌లిఫ్టింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం స్థానిక సర్పంచ్ కోపిలా రాణితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో అపారమైన క్రీడా సామర్థ్యం దాగి ఉందని, సరైన శిక్షణతో వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వేసవి సెలవులను వృథా చేయకుండా విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత క్రీడా శిక్షణ శిబిరాల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడపట్ల రాజేందర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, వల్లభనేని రవి, నల్ల మాస రమేష్, తుపాకుల ప్రవీణ్, ఎండి రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట : నిమ్మ రంగారెడ్డి

**నియోజకవర్గానికి 35 వేల ఇండ్లు మంజూరి.**

**పార్టీలకతీతంగా అభివృద్ధి నిధుల కేటాయింపు.**

**గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి.**



***హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, సిద్దిపేట జిల్లా:***
నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 35 వేల ఇండ్లు మంజూరీ చేసినట్లు గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం వర్గల్ మండలం మజీద్ పల్లిలో సర్పంచ్ చెన్నయ్య ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగానే రూ 5 కోట్ల 41 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి మంజూరీ చేసిందని చెప్పారు. పార్టీలకు అతీతంగా నిధులు, ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తుండగా, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ తదితర కేటాయిస్తున్నట్లు చెప్పారు. రూ 2 లక్షల వరకు పంట రుణమాఫీ, సన్నధాన్యానికి రూ 500 బోనస్ చెల్లిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోగా, రైతు భరోసా నిధుల విడుదలతో రైతులు సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అడిగినన్ని నిధులు ఇస్తుండగా, విద్య, వైద్యం, రవాణా, పారిశ్రామిక రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ

**రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు..**

**రైతులు ప్రభుత్వం సూచించిన నిర్దిష్ట కల్లాల్లోనే ధాన్యం ఆరబోసుకోవాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
జిల్లాలో కొంతమంది రైతులు, వ్యాపారులు రహదారులపై ధాన్యం ఆరబోస్తుండటంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో రోడ్లపై ఆరబోసిన ధాన్యం సరిగా కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం వలన ద్విచక్ర వాహనదారులు జారి పడే ప్రమాదం ఉండటమే కాకుండా, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు కలుగుతోందన్నారు. రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిర్దిష్ట కల్లాల్లో లేదా వ్యవసాయ శాఖ సూచించిన ప్రదేశాల్లోనే ధాన్యాన్ని ఆరబోసుకోవాలని సూచిస్తూ, ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కోరారు

# నాసిక్ టీసీఎస్ కేసులో ఒవైసీని అరెస్ట్ చేయాలి: ఎమ్మెల్యే రాజాసింగ్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, మెయిన్ డెస్క్:** మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ కేసులో నిదాఖాన్ అరెస్ట్ వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. వీరిద్దరినీ వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.మరోవైపు తెలంగాణ రాజకీయాలపై స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజాసింగ్ కీలక సూచన చేశారు. ఒవైసీ సోదరులకు రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని, లేనిపక్షంలో ఆయన రాజకీయ భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. అలాగే, బీజేపీ నేతలు ఎవరూ కూడా ఒవైసీని రహస్యంగా కలవకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

# పని ఒత్తిడితో ఆశా వర్కర్ మృతి.!

**కుటుంబానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టౌన్ మండలం అచ్చెల్లి గ్రామానికి చెందిన ఆశా వర్కర్ నాయిని శకుంతల మృతి చెందడం విషాదకరమని సీఐటీయూ జిల్లా జాయింట్ సెక్రటరీ వెలిశాల క్రిష్ణమాచారి అన్నారు. చింతకుంట సబ్‌సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న శకుంతల అధిక పనిభారం, ఎండ తీవ్రత కారణంగా మృతి చెందినట్లు ఆరోపించారు. మృతురాలి భౌతికకాయానికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వకుండా అధిక పనిభారం మోపుతున్న ప్రభుత్వ విధానాలను విమర్శించారు. మృతురాలి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, నాయకులు సరస్వతి, కేసరా, కవిత, శాంత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వీహెచ్ దీక్ష కు మద్దతు తెలిపిన మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్

**కులగణన చేపట్టకుంటే బీసీలకు అన్యాయం**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** దేశవ్యాప్త జనగణనలో కులగణనను చేర్చకపోవడంతో 60 శాతం ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మాజీ రాజ్యసభ సభ్యుడు, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ హైదరాబాద్‌లో వి. హనుమంతరావు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ "కులగణన లేకుండా బీసీలకు సామాజిక న్యాయం సాధ్యం కాదు. బీసీల హక్కుల కోసం వి.హనుమంతరావు చేస్తున్న దీక్షకు మా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. కేంద్రం వెంటనే కులగణనపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ "బీసీలకు న్యాయం జరిగే వరకు నా పోరాటం ఆగదు. కులగణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి" అని స్పష్టం చేశారు

# మీడియా స్వేచ్ఛను అణిచివేస్తే ఊరుకోము

**జర్నలిస్టు సహదేవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధుగౌడ్ ఆగ్రహం**



**హైదరాబాద్ పల్స్, మే 09, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
కురవి మండలంలో జర్నలిస్టులపై జరుగుతున్న వ్యక్తిగత దూషణలు, సోషల్ మీడియా వేధింపులపై తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధుగౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్తలు రాసినందుకే జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, తప్పుడు ప్రచారాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. మే 5న కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో బీజేపీ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వీరన్న ప్రత్యేక పూజల్లో పాల్గొనడం రాజకీయంగా చర్చనీయాంశమైందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల్లో వ్యక్తమైన అభిప్రాయాలు, రాజకీయ విశ్లేషణల ఆధారంగా ఒక పత్రికలో కథనం ప్రచురించబడిందని పేర్కొన్నారు. అయితే ఆ వార్తను వక్రీకరించి జర్నలిస్టు బేతమల్ల సహదేవ్‌పై డబ్బులు డిమాండ్ చేశారంటూ సోషల్ మీడియాలో ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వక చర్య అని మండిపడ్డారు. వార్తలపై స్పందించాల్సిన వారు జర్నలిస్టుల వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. అధికార అహంకారంతో మీడియా గొంతు నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజలకు నిజాలు తెలియజేయడం జర్నలిస్టుల బాధ్యత అని, అలాంటి వారిని లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేయడం సమాజం సహించదన్నారు. డాక్టర్ వీరన్న వెంటనే జర్నలిస్టు బేతమల్ల సహదేవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే జర్నలిస్టు సమాజానికి కూడా వివరణ ఇవ్వాలని జిల్లా ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభమని, దాని స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో ప్రతి జర్నలిస్టు సహదేవ్‌కు అండగా ఉంటారని, మీడియాపై దాడులను ఏ రూపంలోనూ సహించబోమని గాడిపెల్లి మధుగౌడ్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించారు.

# క్రైస్తవులకు గ్రేవీ యార్డ్ సమస్య తీర్చాలని కోరిన క్రిస్టియన్ మైనారిటీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్



**కుత్బుల్లాపూర్, మే 09, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం లో సీయోను చర్చి క్రిస్టియన్ మైనారిటీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రివైవల్ ఫాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రైస్తవ మతానికి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని అలాగే క్రైస్తవ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు మద్దతు తెలుపుతూ ఉన్నాం అన్నారు. గతంలో అసెంబ్లీ,లోక్సభ , మున్సిపల్, కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ ఎన్నికలలో క్రైస్తవ మతం కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి వారిని గెలిపించుకున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా క్రైస్తవ మతానికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రికి, అనుమల రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్కకి ధన్యవాదలు తెలిపారు. మైనార్టీ మినిస్టర్ అజారుద్దీన్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి ప్రత్యేకమైన ధన్యవాదాలు. క్రైస్తవ మత విద్యార్థిని విద్యార్థులకు మంచి విద్య బోధన అందిస్తున్నందుకు వారికి ఎప్పుడూ రుణపడి ఉంటామని, అలాగే ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులకు 20 లక్షల రూపాయలు కాలర్ షిప్ ద్వారా అందిస్తున్నారు. అలాగే చర్చి పునర్నిర్మాణ కొరకు నిధులను అందజేస్తున్నారని, క్రైస్తవ మత మహిళలకు ఉపాధి కోసం కుట్టు మిషన్లు అందిస్తున్నారని, క్రిస్మస్ వేడుకలు జరుపుకునేందుకు నిధులను అందజేస్తున్నారని, ప్రత్యేకంగా హెచ్ఎండిఏ లో క్రైస్తవ స్మశాన వాటిక కొరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాబట్టి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలోనే మాకు స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారిని కోరారు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రెవరెండ్ గోడి శేఖర్, సెక్రటరీ బిషప్ శామ్యూల్, ట్రెజరర్ పాస్టర్ దయానిధి, కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్,వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ బాబు జాయింట్ సెక్రెటరీ సిహెచ్ బెల్తాజర్ రాజ్ ఆర్గనైజ్ సెక్రెటరీ జి. రాజశేఖర్. అన్ని డివిజన్లో నుండి ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ ట్రెజరెట్స్ వివిధ కాలనీల నుండి చర్చి పాస్టర్లు క్రిస్టియన్ లీడర్లు, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## బాచుపల్లి పెద్ద చెరువులోకి
# మురుగు నీరుకలుస్తుండటంపై తీవ్ర ఆందోళన

**అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్**



**కుత్బుల్లాపూర్, మే 09: హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
కుత్బుల్లాపూర్ బాచుపల్లి ప్రాంతంలోని సుమారు 50 ఎకరాల విస్తీర్ణం కలిగిన మంచినీరు గల పెద్ద చెరువులోకి మురుగు నీరు కలుస్తుండటంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సామాజిక కార్యకర్త ఆకలి సతీష్ తెలిపారు. 2024 సెప్టెంబర్ నెల నుండి ఇప్పటివరకు దాదాపు నాలుగు నుండి ఐదు సార్లు డ్రైనేజ్ లైన్ మాన్‌హోల్స్ పగిలిపోవడంతో భారీగా మురికినీరు చెరువులోకి చేరినట్లు ఆయన ఆరోపించారు.ప్రతి సారి తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టడం వల్ల సమస్య మళ్లీ మళ్లీ పునరావృతమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు మంచినీటి చెరువుగా ఉన్న ఈ చెరువు ప్రస్తుతం మురుగు నీటి చెరువుగా మారుతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన చెరువు పర్యావరణ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపిస్తోందని ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆకుల సతీష్ తెలిపారు. ఈ ఘటనలకు నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్ మరియు ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. పలు మార్లు సమస్య పునరావృతమైనప్పటికీ శాశ్వత పరిష్కారం చేపట్టకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను ఉద్దేశించి వెంటనే క్రింది చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైనేజ్ మాన్‌హోల్స్ మరియు పైపులైన్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి. మురుగునీరు చెరువులోకి చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి.నిర్లక్ష్యం వహించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. చెరువు పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి. ప్రజారోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ విషయంలో అధికారులు తక్షణమే స్పందించాలని ఆకుల సతీష్ కోరారు.

# ప్రతిష్ట ఉత్సవాలకు జయం... జయం


**దాతలకు సత్కారంతో ముగిసిన ప్రతిష్ట మహోత్సవాలు**

**ధ్వజస్తంబదాత తోరణాల సంజయ్ గుప్తా చంద్రకళ పుణ్య దంపతులకు నిర్వాహకుల కృతజ్ఞతల**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద మూడు రోజులపాటు కొనసాగిన ధ్వజస్తంభం, సూర్యనారాయణ మూర్తి, సంతాన నాగేంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఆలయ అర్చక స్వాములు చలివేదుల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమ నిర్వాహణ జోషి మల్లకార్జున శర్మ, రాజేశ్వర్ శర్మ నిర్వహించగా అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు భక్తులు పెరిక కుల సంఘం వారు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ధ్వజస్తంభ దాత తోరణాల సంజయ్ గుప్తా చంద్రకళ పుణ్య దంపతులను నిర్వాహకులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ధ్వజస్తంభ విగ్రహాల ప్రతిష్ట పూజా కార్యక్రమాన్ని గౌరీభట్ల సుబ్రహ్మణ్య శర్మ చేపట్టగా ఆయనను అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూర్ణాహుతి కార్యక్రమం నిర్వాణలో పాల్గొన్న ఆయన ధ్వజస్తంభానికి మొదటి హారతి అందజేసి పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ, కార్యక్రమంలో సేవలందించిన జై శ్రీమన్నారాయణ భక్త బృందాన్ని నిర్వాహకులు సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. మూడు రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయం బద్దంగా శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు జరగగా కార్యక్రమం విజయవంతానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కృషిచేసి పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ అధ్యక్షులు సోమసాని రాజ మల్లయ్య, అధ్యక్షులు బెడిద నర్సింలు, పెరిక కుల సంఘం జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ దంపతులతో పాటు భక్తులు పెరికకుల సంఘం నాయకులు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# భారీగా బౌరంపేట్ బీజేపీ శ్రేణుల ద్విచ్చక్రా వాహనాల భారీ ర్యాలీ




**కుత్బుల్లాపూర్, మే 09, హైదరాబాద్ పల్స్ న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ బౌరంపేట్ డివిజన్ పరిదిలో శుక్రవారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించిన డివిజన్ బీజేపీ శ్రేణులు కార్యకర్తలతో కలిసి మల్లంపేట్ లో ప్రారంభం అయి మహేశ్వరం, ఇందిరమ్మ కాలనీ, సింహపురి కాలనీ, బౌరంపేట్, సారెగూడెం, గండిమైసమ్మ వరకు సాగింది అని అన్నారు. బౌరంపేట్ మే 10న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై సుమారు 8 వేల కోట్ల నిధులతో ప్రారంభించి జాతికి చేయడం, యువత స్కిల్స్ మరియు చట్టసభల్లో పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ సాధికారతను అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఆగడాలను నిలువరించడానికి ప్రజలకు తెలియజేయడానికి సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ కి విచ్చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలుకుతూ జిసిఎంసీ, దుండిగల్ సర్కిల్ 295, బౌరంపేట్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, ఎంబరి ఆంజనేయులు, సీనియర్ నాయకులు దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, రాళ్ల బండ నరసింహ చారి, పి. మాధవరెడ్డి, అందె అశోక్,ఎస్ నర్సింగ్ రావు, ఎం అతీష్ బాబు, సారా నవీన్, లక్ష్మారెడ్డి, పరికి ప్రమోద్ కుమార్, కిరణ్, మహేష్, రాహుల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పు చేసినట్టు రుజువు చెస్తే నేను దేనికైనా సిద్ధం : సర్పంచ్ నరేష్

**రైతుల అవసరాల నిమిత్తమే... అమ్మడానికి కాదు..**

**అభివృద్ధి చూడలేక అవాస్తవాలు ప్రచారం**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామ సర్పంచ్ నరేష్ పై అనవసరమైన ఆరోపణలు గ్రామ అభివృద్ధి పై పలు కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంగా ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సర్పంచ్ శనివారం తెలిపారు. సర్పంచ్ నరేష్ పై అనవసరమైన ఆరోపణలు చేయడం మంచిది కాదని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా నా చెరువుకు వాటర్ సోర్సెస్ కాలువలు గాని గొలుసుకట్టు చెరువులు గాని నింపే విధానం మాకు లేదు కావున ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు చెరువులో పూడిక మట్టిని తీసుటకు నాకు సలహాలు ఇచ్చారు. వారి సలహా మేరకు గ్రామంలోని ప్రతి ఒక్కరి రైతుల అభిప్రాయం మేరకు పూడిక మట్టి తీయాలని ఆలోచనతోనే అన్ని కులాల రైతులను సంప్రదించగా గ్రామపంచాయతీ ఆవరణలో ఒక తీర్మానం చేసుకొని అట్టి పూడిక మట్టిని తీసిన రైతుల పొలాల్లో వేసుకోవడానికి తీర్మానించినైనదన్నారు. ఈ విషయాన్ని నాపై అనవసరంగా బురదచల్లేటువంటి విధంగా ఒక ఎస్సీ వాడు చేస్తే మేము ఊరుకోవాలా అనే ఉద్దేశంతోటి ఎస్సీ వాడు గ్రామాన్ని అభివృద్ధి చేస్తాడా అని దురుద్దేశం తోటి నవ్వుల పాలు చేస్తున్నారన్నారు. నేను ఎలాంటి మట్టిని అమ్మలేదని, ఒకవేళ దాన్ని రుజువు చెస్తే నేను దేనికైనా సిద్ధం దయచేసి నన్ను కించపరచకుండా నేను చేసే అభివృద్ధిలో నాకు సహకరించాలని కోరారు. నేను తప్పు చేస్తే నన్ను బయటికి లాగండి నేను దేనికైనా సిద్ధం నాకు ఒకటే లక్ష్యం మా ప్రియతమ నాయకుడు మన ఎమ్మెల్యే ఆశీస్సులతోటి గ్రామాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తానని వాళ్ళు అభివృద్ధి కార్యక్రమాలతోటి గ్రామాన్ని నెంబర్ 1 ఉంచాలని నా ఉద్దేశం కానీ నన్ను అనవసరంగా హేళన చేయడం సబుబు కాదని గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరారు.

# కొత్త సార్సాలలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం కొత్త సార్సాల గ్రామంలో సకినాల సతీష్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులందరూ వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పుల్ల అశోక్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీసీఎస్ మత మార్పిడి కేసు.. నిందితురాలికి ఎంఐఎం ఆశ్రయం.. శివసేన తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, సెంట్రల్ డెస్క్:** మహారాష్ట్రలోని నాసిక్ టీసీఎస్ మత మార్పిడి, లైంగిక వేధింపుల కేసు వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న నిదా ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత 25 రోజులుగా పరారీలో ఉన్న ఆమెను గురువారం రాత్రి ఛత్రపతి శంభాజీ నగర్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలోనే శివసేన పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. పరారీలో ఉన్న నిందితురాలికి ఎంఐఎం నేతలు మద్దతు పలకడంతో పాటు, ఆమె తలదాచుకోవడానికి వారాల పాటు ఆశ్రయం కల్పించారని శివసేన మంత్రి సంజయ్ శిర్సాట్ ఆరోపించారు.

**'కార్పొరేట్ జిహాద్'.. ఎంపీపై విచారణ జరగాలి**

మంత్రి సంజయ్ శిర్సాట్ మీడియాతో మాట్లాడుతూ.. ఛత్రపతి శంభాజీనగర్‌లోని ఎంఐఎం కార్పొరేటర్ మతిన్ మజీద్ పటేల్ నివాసంలో నిదా ఖాన్ ఐదు రోజుల పాటు ఉన్నట్లు నాసిక్ పోలీసుల విచారణలో తేలిందన్నారు. ఎంఐఎం నేతల అండతోనే ఆమె ఇన్ని రోజులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరిగిందని మండిపడ్డారు. 'ఇది కేవలం ఒక మత మార్పిడి కేసు మాత్రమే కాదు, దీని వెనుక చాలా పెద్ద కోణం దాగి ఉంది. ఇదొక 'కార్పొరేట్ జిహాద్'. ఎంఐఎం నేతలు ఆమెకు పూర్తి అండదండలు అందించారు. ఎంఐఎం మాజీ ఎంపీ ఇంతియాజ్ జలీల్ కూడా ఇటీవల ఆమెను కలిసి తన మద్దతు ప్రకటించారు. ఈ వ్యవహారంలో నిదా ఖాన్ ఒక చిన్న పావు మాత్రమే. జలీల్ పాత్రపై కూడా సమగ్ర విచారణ జరగాలి' అని శిర్సాట్ డిమాండ్ చేశారు.



**నిదా ఖాన్ అరెస్ట్ ఇలా..**

నాసిక్ టీసీఎస్ మాజీ ఉద్యోగి అయిన నిదా ఖాన్ ఏప్రిల్ 10 నుంచి పరారీలో ఉంది. నాసిక్, ఛత్రపతి శంభాజీనగర్ పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో గురువారం రాత్రి ఆమె పట్టుబడింది. పోలీసు అధికారుల ప్రత్యేక బృందాలు సాంకేతిక నిఘా ద్వారా ఆమె ఆచూకీ కనిపెట్టాయి. ఛత్రపతి శంభాజీనగర్‌లోని నరేగావ్ ప్రాంతం, కౌసర్ పార్క్ వద్ద ఉన్న ఓ రెండు అంతస్తుల బంగ్లాలో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ సమయంలో ఆమెతో పాటు తల్లి, అత్త, మరో ఇద్దరు బంధువులు కూడా అక్కడే ఉన్నారు.

**మే 11 వరకు పోలీసు కస్టడీ**

మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం, మత మార్పిడికి పాల్పడటం, లైంగికంగా వేధించడం వంటి తీవ్రమైన ఆరోపణలు నిదా ఖాన్ ఎదుర్కొంటోంది. శుక్రవారం ఆమెను నాసిక్ రోడ్ సివిల్ అండ్ క్రిమినల్ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆమెకు మే 11 వరకు పోలీసు కస్టడీ విధించింది. ప్రస్తుతం పోలీసులు ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు.

# భారత్ రక్షణ రంగంలో సరికొత్త చరిత్ర.. 'అగ్ని' క్షిపణి ప్రయోగం సక్సెస్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, సెంట్రల్ డెస్క్:** భారత రక్షణ రంగం మరో చారిత్రక మైలురాయిని అధిగమించింది. శత్రువుల గుండెల్లో వణుకు పుట్టించేలా, ఒకే క్షిపణితో వేర్వేరు ప్రాంతాల్లోని బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల అత్యాధునిక 'అగ్ని' క్షిపణిని భారత్ శనివారం విజయవంతంగా పరీక్షించింది. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటెడ్ రీ-ఎంట్రీ వెహికల్ సాంకేతికతతో కూడిన ఈ సుదీర్ఘ శ్రేణి క్షిపణి ప్రయోగం దేశ వ్యూహాత్మక రక్షణ సామర్థ్యాన్ని పతాక స్థాయికి చేర్చింది. వివరాల్లోకి వెళితే.. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుండి ఈ క్షిపణిని ప్రయోగించారు. ఈ అత్యాధునిక వ్యవస్థ ద్వారా ప్రయోగించిన క్షిపణి, హిందూ మహాసముద్ర ప్రాంతంలోని వేర్వేరు భౌగోళిక ప్రాంతాల్లో ఉన్న పలు లక్ష్యాలను ఖచ్చితత్వంతో తాకినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భూమిపై, నౌకల్లో ఉన్న టెలిమెట్రీ, ట్రాకింగ్ స్టేషన్ల ద్వారా ఈ క్షిపణి ప్రయాణాన్ని శాస్త్రవేత్తలు నిశితంగా పర్యవేక్షించారు.

**ఎమ్.ఐ.ఆర్.వి సాంకేతికత ప్రత్యేకత..**

సాధారణ క్షిపణులు ఒకే వార్‌హెడ్‌ను మోసుకెళ్లి ఒకే లక్ష్యాన్ని తాకుతాయి. కానీ, ఈ సరికొత్త ఎమ్.ఐ.ఆర్.వి సాంకేతికత వల్ల ఒకే క్షిపణిలో అనేక వార్‌హెడ్‌లను అమర్చవచ్చు. ఇవి అంతరిక్షం నుండి తిరిగి భూ వాతావరణంలోకి ప్రవేశించేటప్పుడు విడిపోయి, వేర్వేరు దిశల్లో ఉన్న శత్రువుల స్థావరాలను ఒకేసారి ధ్వంసం చేస్తాయి. ఈ రకమైన సాంకేతికత ప్రస్తుతం ప్రపంచంలోని అతికొద్ది దేశాల వద్ద మాత్రమే ఉంది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ స్వదేశీ పరిజ్ఞానంతో ఈ క్షిపణిని రూపొందించింది. ఈ విజయవంతమైన ప్రయోగంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలు, భారత సైన్యం మరియు రక్షణ పరిశ్రమలకు ఆయన అభినందనలు తెలిపారు. మారుతున్న ప్రాంతీయ భద్రతా సవాళ్ల దృష్ట్యా, ఈ క్షిపణి భారత్ యొక్క అణ్వాయుధ నిరోధక శక్తిని మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత్ తన రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా మరో భారీ అడుగు వేసినట్లయింది.



# ఉప్పరగూడెంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్ పల్స్, మే 09, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** సీరోల్ మండలం ఉప్పరగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని శనివారం ఘనంగా ఏర్పాటు చేశారు. గ్రామంలోని పార్టీ శ్రేణులు, నాయకుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఐలి శ్రీను బాధ్యతలు స్వీకరించగా, ఉపాధ్యక్షులుగాసాయి, తోట మధు ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా లంజపెల్లి ఉప్పలయ్య, నాగటీ శ్రీను బాధ్యతలు చేపట్టారు. కోశాధికారిగా తల్లాడ ఉమేష్‌ను నియమించారు.కార్యవర్గ సభ్యులుగా తోట వెంకన్న, బత్తుల లక్ష్మణ్, పేర్ల వెంకన్న, చెన్నూరి రంగయ్య, మల్లికంటి అంజయ్య, ఆడెపు సైదులు, పేర్ల అంజయ్య, గడ్డం చంద్రయ్య, కావటి లింగన్న, తోట అబ్బయ్యలను ఎన్నుకున్నారు. ప్రచార కార్యకర్తగా పగడాల వెంకటనారాయణను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లికంటి సురేష్, కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సముద్రం అడుగున ప్రపంచంలోనే అతిపెద్ద జలపాతం.. నయాగరాకు వందల రెట్లు పెద్దది!

భూమిపై అతిపెద్ద జలపాతం ఏదంటే అందరికీ నయాగరా గుర్తొస్తుంది. కానీ, దానికి వందల రెట్లు పెద్దదైన ఒక మహా జలపాతం మన కళ్లకు కనిపించకుండా ఆర్కిటిక్ మహాసముద్రం అడుగున దాగి ఉంది. దీని పేరు డెన్మార్క్ స్ట్రెయిట్ కాటరాక్ట్. గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్ మధ్య సముద్ర గర్భంలో ఇది నిశ్శబ్దంగా ప్రవహిస్తూ ఉంటుంది.సాధారణ జలపాతాల్లా ఇది నీరు గాలిలోంచి కిందకు పడదు. సముద్రంలో నీటి సాంద్రతలో ఉండే తేడాల వల్ల ఇది ఏర్పడుతుంది. ఆర్కిటిక్ నుంచి వచ్చే చల్లని, అధిక సాంద్రత గల నీరు, వెచ్చని అట్లాంటిక్ నీటి కిందకు వేగంగా జారుకుంటుంది. ఈ ప్రవాహం ఒక సముద్ర గర్భంలోని కొండ లాంటి నిర్మాణం పైనుంచి వేల అడుగుల లోతుకు పడిపోతుంది. దీని వేగం ఎంతంటే, సెకనుకు సుమారు 32 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని ఇది కిందికి నెడుతుంది. ఇది అమెజాన్ నది ప్రవాహం కంటే చాలా ఎక్కువ. ఈ జలపాతం ప్రపంచ వాతావరణాన్ని నియంత్రించే 'అట్లాంటిక్ మెరిడియనల్ ఓవర్‌టర్నింగ్ సర్క్యులేషన్' (ఏఎంఓసీ)లో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సముద్రాలలో ఉష్ణోగ్రత, ఆక్సిజన్, పోషకాలను సరఫరా చేస్తూ యూరప్ వాతావరణాన్ని సమతుల్యం చేస్తుంది.అయితే, వాతావరణ మార్పుల వల్ల ఆర్కిటిక్ ప్రాంతం వేడెక్కుతుండటంతో ఈ అద్భుతమైన నీటి ప్రవాహంపై ప్రభావం పడుతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని బలం తగ్గితే యూరప్‌లో వాతావరణం చల్లబడటం, హరికేన్‌ల దిశ మారడం వంటి తీవ్ర పరిణామాలు సంభవించవచ్చని హెచ్చరిస్తున్నారు. యూనివర్సిటీ ఆఫ్ బార్సిలోనా నిపుణుడు డేవిడ్ అంబ్లాస్ చెప్పినట్లు, "ధ్రువ ప్రాంతాలు సముద్ర ప్రసరణ వ్యవస్థకు గుండె లాంటివి". ఈ అదృశ్య జలపాతం మన భూ గ్రహం ఎంత సంక్లిష్టంగా పనిచేస్తుందో చెప్పడానికి ఒక నిదర్శనం.



# ఇంటింటికీ జనగణన సర్వే... సరైన సమాచారం ఇవ్వాలి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మనూర్ మండల కేంద్రంలో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఛార్జ్ ఆఫీసర్ అండ్ తహసీల్దార్ విష్ణు సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 11వ తేదీ సోమవారం నుండి మనూర్ మండలంలోని అన్ని గ్రామాలలో జనగణన కార్యక్రమంలో భాగంగా మొదటి దశ ఇండ్ల గణన కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి కుటుంబ మరియు ఇంటి వివరాలను సేకరిస్తారని, ప్రజలు వారికి సరైన సమాచారం అందించి పూర్తి సహకారం అందించాలని కోరారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామాలలో చాటింపులు వేయించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జనగణన ప్రభుత్వ ముఖ్య కార్యక్రమమని, మనూర్ మండల ప్రజలందరూ బాధ్యతగా భావించి ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ విష్ణు సాగర్ విజ్ఞప్తి చేశారు.


# వల్లూరి లావణ్య వివాహానికి ఆర్థిక సహాయం చెసిన బొడ్డు భాస్కర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** వల్లూరి మల్లమ్మ యాదయ్యల కుమార్తె వల్లూరి లావణ్య వివాహానికి శనివారం రోజు కురారం సర్పంచ్ బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట కిషన్, వల్లూరి సంజీవ, సోలిపురం గోపాల్, ఎర్రగుంట కిరణ్, వల్లూరు అశోక్, సోలిపురం ప్రభాకర్, వల్లూరి కళ్యాణ్ చక్రవర్తి, గంపల యాదగిరి, పసుల శ్రీకాంత్, సోలిపురం సుధాకర్, వల్లూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఉట్నూర్‌లో ఘనంగా టేళ్లో విందు వేడుక

**అల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర శ్యాంనాయక్.**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఉట్నూర్‌లో నిర్వహించిన రాథోడ్ వరుణ్ టేళ్లో విందు వేడుక ఘనంగా జరిగింది. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలానికి చెందిన రాథోడ్ నారాయణ కుమారుడు వరుణ్ వేడుకకు అల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా శ్యాంనాయక్, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బంజారా సమాజ ఐక్యత, సామాజిక కార్యక్రమాలు, పెళ్లి వేడుకల్లో అనవసర ఖర్చులు తగ్గించి పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే అంశాలపై చర్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంజారా సమాజ పెద్దలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ పదవులకు దరఖాస్తుల స్వీకరణ




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ పదవుల నియామకానికి ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమానికి ఎస్సీ సెల్ పరిశీలకుడు సమతా సుదర్శన్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పనిచేసే నాయకులకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగపల్లి అంజయ్య స్వామి



***హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :*** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ వాసవి రేణుక బసవలింగేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సిద్దిపేటలో శక్తి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు శ్రీకాంత్, శ్రీదివ్య దంపతులను ఆశీర్వదించి, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారి అనుగ్రహం కలకాలం ఉండాలని కోరుకుంటూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఆలేరు మున్సిపల్ 10వ వార్డులోని కుమ్మరి వాడ ఈదమ్మ గుడి దగ్గర జెసిబి సహాయంతో కచ్చాకాలువను శుభ్రపరిచేందుకు శనివారం రోజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, స్థానిక 10వ వార్డ్ కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, కౌన్సిలర్స్ వానరాసి మరియమ్మ మార్క్, పస్థం ఆంజనేయులు, జెట్ట నీరజ సిద్దులు, కోప్షన్ మెంబర్ ఎంఎస్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జైనోద్దీన్, కొన్నె మల్లేష్ ,బిళ్ళ సుధాకర్, ఎగ్గిడి బాలరాజు, బందేల విష్ణు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాదులో 15 లక్షల టన్నుల 'చెత్త' కొండ ఎక్కడుందో తెలుసా?



హైదరాబాదులో 15 లక్షల టన్నుల చెత్త కొండ ఎక్కడుందో తెలుసా? అది ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు, హైటెక్ హంగులతో నిత్యం మెరిసిపోయే గచ్చిబౌలి ఐటీ కారిడార్‌లోనే ఉంది. ఐకియా స్టోర్‌కు సమీపంలో, ఆకాశహర్మ్యాల మధ్య పేరుకుపోయిన ఈ నిర్మాణ వ్యర్థాల గుట్టలు ఇప్పుడు నగరం ముందున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటిగా నిలిచాయి.కొన్నేళ్లుగా ఇక్కడ పేరుకుపోయిన ఈ వ్యర్థాలు దాదాపు ఆరు నుంచి ఏడు అంతస్తుల ఎత్తుకు చేరాయి. రోజూ వేలమంది ప్రయాణించే ఈ మార్గంలో ఇవి సాధారణ దృశ్యంగా మారాయి. అధికారుల అంచనా ప్రకారం, ఈ 15 లక్షల టన్నుల చెత్తను తొలగించడానికి, అనువైన పరిస్థితుల్లో కూడా ఏడాదికి పైగా సమయం పట్టవచ్చు.ఈ సమస్య పరిష్కారానికి రెండు మార్గాలను పరిశీలిస్తున్నట్లు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ జి. సృజన తెలిపారు. మొదటిది, వ్యర్థాలను అక్కడికక్కడే ప్రాసెస్ చేసి, ఇసుక వంటి నిర్మాణ సామగ్రిగా మార్చడం. ఇది పర్యావరణానికి మంచిదైనా, చాలా నెమ్మదైన ప్రక్రియ. రెండోది, చెత్తను వేరే ప్రాంతానికి తరలించడం. ఇది వేగంగా పూర్తయినా, రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో భారీ వాహనాలతో తరలించడం అత్యంత క్లిష్టమైన పని. మొత్తం ప్రక్రియకు రూ.70 కోట్ల నుంచి రూ.90 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. అయితే, దీనికి ప్రధాన అడ్డంకిగా భూ వివాదం మారింది. వ్యర్థాలున్న ఈ స్థలంపై ప్రభుత్వం, ప్రైవేటు సంస్థల మధ్య కోర్టులో కేసు నడుస్తోంది. ఈ వివాదం పరిష్కారమయ్యే వరకు శాశ్వత చర్యలు తీసుకోవడం కష్టమని, కోర్టు తీర్పు తర్వాతే స్పష్టత వస్తుందని కమిషనర్ వివరించారు.

# పేలుళ్ల భయంతో గ్రామాల వలస బాట..!

**చింతపల్లి అక్రమ క్రషర్ మిల్లుతో ప్రజల ప్రాణాలకు ముప్పు**

**ఇండ్లకు పగుళ్లు.. రాత్రిళ్లు బ్లాస్టింగ్‌లు.. అధికారుల మౌనంపై సీపీఐ ఆగ్రహం**

**హైదరాబాద్ పల్స్, మే 09, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**

మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం చింతపల్లి గ్రామ శివారులో కొనసాగుతున్న అక్రమ క్రషర్ మిల్లు కార్యకలాపాలు సమీప గ్రామాల ప్రజలకు శాపంగా మారాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆరోపించారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ భారీ స్థాయి లో బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తున్న క్రషర్ యాజమాన్యం పై వెంటనే చర్యలు తీసుకుని మిల్లును సీజ్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బాధిత గ్రామాల ప్రజలతో కలిసి క్రషర్ ప్రాంతాన్ని పరిశీలించిన సుధాకర్ రెడ్డి, అక్కడి పరిస్థితులను చూసి ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల నుండి పరిమిత స్థాయిలో మాత్రమే అనుమతులు తీసుకుని, వాటిని దుర్వినియోగం చేస్తూ పెద్ద ఎత్తున రాతి తవ్వకాలు, పేలుళ్లు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**అర్ధరాత్రి బ్లాస్టింగ్‌లతో బెంబేలెత్తుతున్న ప్రజలు**

ప్రత్యేకంగా రాత్రి వేళల్లో భారీ శబ్దాలతో బ్లాస్టింగ్‌లు నిర్వహించడం వల్ల చింతపల్లి, కొత్తూరు, సి.కందికొండ స్టేజీ గ్రామాల ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని తెలిపారు. పేలుళ్ల ధాటికి భూమి కంపిస్తోందని, చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు.

**ఇండ్ల గోడలకు పగుళ్లు.. ప్రమాద అంచున జీవితం**

బ్లాస్టింగ్ ప్రభావంతో అనేక ఇళ్ల గోడలు, స్లాబ్‌లు పగిలిపోతున్నాయని సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఆయన, "ప్రజలు ప్రాణభయంతో జీవిస్తున్నా అధికారులు స్పందించకపోవడం దారుణం" అని మండిపడ్డారు. పెద్ద ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు.

**కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి**

క్రషర్ మిల్లు నుంచి ఎగిసిపడుతున్న దుమ్ముతో గ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరిగిపోయిందని, ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. వ్యవసాయ భూములపై కూడా దుమ్ము పేరుకుపోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు.

**అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ



అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణాలేమిటని సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. అక్రమాలకు అధికార అండ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విమర్శించారు.

**వెంటనే సీజ్ చేయాలి**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్రషర్ మిల్లును వెంటనే సీజ్ చేసి, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో బాధిత ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మమతా కుడిభుజమే.. బీజేపీ తొలి సీఎంగా ఎలా మారాడు?

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 09, సెంట్రల్ డెస్క్:

పశ్చిమ బెంగాల్ లో దాదాపు 34 ఏళ్ల పాటు వామపక్ష పాలన నడిచింది. వీరిపాలనను అంతం చేయడంలో మమతా బెనర్జీకి సాయం చేసి, ప్రజా ఉద్యమాలను నిర్మించింది ఎవరో కాదు సువేందు అధికారే. ఇప్పుడు అతనే 15 ఏళ్ల టీఎంసీ పాలనను అంతం చేసి బెంగాల్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసిన నాలుగు రోజుల తర్వాత, భారతీయ జనతా పార్టీ (బిజెపి) శుక్రవారం (మే 8) సువెందును రాష్ట్రంలో తమ శాసనసభ పక్ష నాయకుడిగా ఎన్నుకుంది. దీనితో, బెంగాల్ మొట్టమొదటి కాషాయ ప్రభుత్వంగా శనివారం (మే 9) ఉదయం 11 గంటలకు ఆయన, ఆయన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయడానికి మార్గం సుగమమైంది. ఈ తేదీ బెంగాలీ ప్రజల హృదయాలకు ఎంతో ప్రత్యేకమైనది. ఎందుకంటే ఇది మహనీయుడు రవీంద్రనాథ్ ఠాగూర్ 165వ జయంతి రోజు.

**అట్టహాసంగా ప్రమాణ స్వీకారం..**

కోల్‌కతాలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. తమ విస్తరణను దీర్ఘకాలంగా ప్రతిఘటిస్తున్న రాష్ట్రంలో సాధించిన ఈ ముందడుగుకు పార్టీ ఇస్తున్న ప్రతీకాత్మక ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతోంది.

**సువెందు అధికారి అసెంబ్లీ ఎన్నికల ప్రస్థానం**

2006లో కాంతి దక్షిణ నుంచి టీఎంసీ తరపున సమీప ప్రత్యర్థి (సీపీఐ)పై 8,580 ఓట్ల తేడాతో గెలుపు

2016లో నందిగ్రామ్ నుంచి టీఎంసీ తరపున సమీప ప్రత్యర్థి (సీపీఐ)పై 81,230 ఓట్ల తేడాతో గెలుపు

2021లో నందిగ్రామ్ నుంచి బీజేపీ తరపున సమీప ప్రత్యర్థి (మమతా బెనర్జీ)పై 1,956 ఓట్ల తేడాతో గెలుపు

2026లో, నందిగ్రామ్ నుంచి బీజేపీ తరపున సమీప ప్రత్యర్థి (టీఎంసీ)పై 9,665 ఓట్ల తేడాతో గెలుపు, అలాగే 2026లో భవానిపూర్ నుంచి బీజేపీ తరపున సమీప ప్రత్యర్థి (మమతా బెనర్జీ)పై 15,105 ఓట్ల తేడాతో గెలుపొందారు.

సువెందునికి, ఈ క్షణం ఒక రాజకీయ ప్రస్థానానికి పరాకాష్టగా నిలుస్తుంది. ఈ ప్రస్థానం ఆయన్ను మమతా అత్యంత విశ్వసనీయ అనుచరులలో ఒకరిగా మొదలుపెట్టి, బెంగాల్‌లో ఆమె పార్టీ పతనానికి సూత్రధారిగా మార్చింది.బెంగాల్‌లో బీజేపీ ఎదుగుదలను తరచుగా మోదీ, షాలు తూర్పు భారతంలోకి దూకుడుగా సాగించిన విస్తరణవాద ప్రయత్నాల కోణంలోనే వివరిస్తారు. కానీ రాష్ట్రంలో, ఆ ప్రాజెక్టును ఎన్నికల వాస్తవరూపంలోకి తీసుకురావడంలో సువెందు పోషించినంత కీలక పాత్ర పోషించిన నాయకులు చాలా తక్కువశుక్రవారం ఉదయం కోల్‌కతా విమానాశ్రయానికి వచ్చిన షా, ఇతర బీజేపీ రాష్ట్ర నాయకులతో కలిసి హోం మంత్రికి స్వాగతం పలకడానికి వెళ్లినప్పుడు, ఆయన ప్రత్యేకంగా సువెందును ప్రశంసించి, అభినందించారు. ఈ విధంగా ఆయన పాత్రకు బీజేపీ నాయకత్వం ఎంత ప్రాముఖ్యత ఇచ్చిందో స్పష్టంగా కనిపించింది.

**సువెందు.. ఒక అవిశ్రాంత యోధుడు**

బూత్ నిర్మాణాలను సూక్ష్మంగా పర్యవేక్షించడంలోనూ, జిల్లాల వ్యాప్తంగా బలమైన వ్యక్తిగత సంబంధాలను కొనసాగించడంలోనూ పేరుగాంచిన, అవిశ్రాంతంగా పనిచేసే నిర్వాహకుడిగా, 2020 చివరలో టీఎంసీ నుంచి ఫిరాయించిన తర్వాత సువెందు క్రమంగా బెంగాల్‌లో బీజేపీకి ప్రధాన రాజకీయ ముఖంగా ఎదిగారు.ఆ మార్పు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేసింది. ఆయన ఫిరాయింపు బీజేపీకి ఒక ప్రభావవంతమైన ప్రాంతీయ దిగ్గజంతోనే కాకుండా, టీఎంసీలో దాదాపు రెండు దశాబ్దాలుగా నిర్మితమైన సంస్థాగత వ్యవస్థలోకి కూడా ప్రవేశాన్ని కల్పించింది.

**ఒకసారి కాదు, రెండుసార్లు దిగ్గజాన్ని..**

బీజేపీలో చేరిన కొద్ది నెలలకే, సువెందు 2021 అసెంబ్లీ ఎన్నికలలో నందిగ్రామ్ నుంచి మమతను ఎదుర్కొని ఓడించాడు. దీనితో ఆయన ప్రాభవం అమాంతం పెరిగి జెయింట్ కిల్లర్ గా పేరు పొందాడు.



ఆ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయినప్పటికీ, అవినీతి ఆరోపణలు, రాజకీయ హింస, పాలనాపరమైన సమస్యలపై బెనర్జీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రతిపక్ష ప్రచారానికి సువెందు ముఖచిత్రంగా మారడంతో పార్టీలో ఆయన పలుకుబడి పెరుగుతూనే ఉంది.2026 ఎన్నికల నాటికి, ఆయన ఒక ప్రాంతీయ నాయకుడి నుంచి బీజేపీకి రాష్ట్ర స్థాయిలో తిరుగులేని అధికార కేంద్రంగా ఎదిగారు. మమతపై ఆమె రాజకీయ కంచుకోట అయిన భవానిపూర్‌లో 15,000 ఓట్లకు పైగా మెజారిటీతో సాధించిన మరో ఎన్నికల విజయంతో ఆయన స్థానం మరింత పటిష్టమైంది. ఈసారి నందిగ్రామ్ నుంచి కూడా సువెందు గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి అయిన టీఎంసీని దాదాపు 10,000 ఓట్ల తేడాతో ఓడించారు. బెంగాల్‌లో సువెందు రాజకీయ జీవితాలు ఒకే రాజకీయ భౌగోళిక ప్రాంతంతో నందిగ్రామ్‌తో ఉన్నంత సన్నిహితంగా ముడిపడి ఉండవు.

**2007 వామపక్ష వ్యతిరేక ఉద్యమంలో..**

అప్పటి లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 2007లో జరిగిన భూసేకరణ వ్యతిరేక ఉద్యమంలోనే ఆయన తొలిసారిగా ఒక ప్రముఖ ప్రజా నాయకుడిగా ఆవిర్భవించారు.ప్రతిపాదిత రసాయన కేంద్రానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలు బెంగాల్ రాజకీయాల్లో ఒక మలుపుగా మారాయి. ఈ నిరసనలు టీఎంసీని ప్రతిపక్ష శక్తి నుంచి, దశాబ్దాలుగా వామపక్ష కూటమి ఆధిపత్యానికి గట్టి పోటీదారుగా నిలబెట్టాయి.

ఈ ఉద్యమంలో అత్యంత ప్రముఖ నిర్వాహకులలో సువేందు ఒకరు. గ్రామస్తులను సమీకరించడంలో, ప్రతిఘటన నెట్‌వర్క్‌లను సమన్వయం చేయడంలో ఈ ఆందోళనను టీఎంసీకి శాశ్వత రాజకీయ మద్దతుగా మార్చడంలో ఆయన సాయపడ్డారు. ఆ తర్వాతి సంవత్సరాలలో, ఆయన తన ప్రభావాన్ని పూర్వ మేదినీపూర్ జిల్లా దాటి జంగల్‌మహల్ వంటి రాజకీయ ప్రాంతాలకు విస్తరించారు. అక్కడ ఆయన స్థానిక నాయకులను, క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌లను పెంపొందించారు. ఇవే ఆ తర్వాత టీఎంసీ విస్తరణకు, బీజేపీ ఎదుగుదలకు కీలకమయ్యాయి.మమత వలె, సువేందు కూడా తన రాజకీయ గుర్తింపును సిద్ధాంతం కంటే ఎక్కువగా సమీకరణ సంస్థాగత నియంత్రణ చుట్టూ నిర్మించుకున్నారు. ఈ ఇద్దరు నాయకులు ఘర్షణ, దూకుడు ప్రచారం నిరంతర ప్రజా భాగస్వామ్యంపై ఆధారపడిన రాజకీయ శైలితో రాణించారు.బీజేపీలో ఆయన ఎదుగుదల, బెంగాల్‌లో హిందూ సమైక్యతను మరింత బలోపేతం చేయడానికి పార్టీ చేస్తున్న ప్రయత్నాలతో ఏకకాలంలో జరిగింది. ఈ ప్రయత్నాలలో భాగంగా సరిహద్దు చొరబాటు ఆరోపణలు, పౌరసత్వ వివాదాలు, మత ఉద్రిక్తతలు వంటి అంశాలను పార్టీ దూకుడుగా లేవనెత్తింది.

మద్దతుదారులు సువెందును క్రమశిక్షణ గల వ్యక్తిగా, పద్ధతిగా వ్యవహరించే వ్యక్తిగా, స్థానిక రాజకీయ వివరాలపై అసాధారణమైన శ్రద్ధ చూపే వ్యక్తిగా అభివర్ణిస్తారు. పూర్వ మేదినీపూర్‌లోని పార్టీ కార్యకర్తలు, ఆయన బూత్ స్థాయి సమాచారాన్ని, స్థానిక నిర్వాహకుల పేర్లను, పరిష్కారం కాని నియోజకవర్గ సమస్యలను ఎంత కచ్చితత్వంతో గుర్తుంచుకుంటారో తరచుగా గుర్తుచేసుకుంటారు. ఆ సంస్థాగత శైలి, టీఎంసీ నుంచి ఆయన నాటకీయంగా నిష్క్రమించిన తర్వాత కూడా తన ప్రభావాన్ని నిలుపుకోవడానికి సహాయపడింది.

**ఎదుర్కోవడం మాత్రమే తెలిసిన నాయకుడా?**

అయితే, విమర్శకులు మాత్రం, బెంగాల్ రాజకీయాలలో పెరుగుతున్న ఘర్షణపూరిత స్వభావానికి ఆయన ప్రతిరూపంగా నిలిచారని, హిందూ-ముస్లింల మధ్య మతపరమైన విభజనను తీవ్రతరం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఈ అంశం ఈ ఎన్నికలలో బీజేపీకి ప్రయోజనకరంగా పనిచేసిందని చాలా మంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఆయన ప్రసంగాలు తరచుగా హిందూ ఏకీకరణ, మైనారిటీల బుజ్జగింపు ఆరోపణలు, జనాభా మార్పు వంటి అంశాల చుట్టూ తిరిగాయి.టీఎంసీలో ఉన్నప్పుడు బీజేపీ హిందుత్వ రాజకీయాలను తీవ్రంగా విమర్శించిన వారిలో ఒకరిగా ఉన్న ఆయనలో ఇది ఒక స్పష్టమైన రాజకీయ పరివర్తనను ప్రతిబింబించింది. ఈ మార్పు సువెందు సైద్ధాంతిక పునరేకీకరణను, అలాగే బీజేపీ ఎదుగుదలతో బెంగాల్ ఎన్నికల ధోరణి మరింత కఠినతరం కావడాన్ని స్పష్టం చేసింది.ఇప్పుడు, ఆయన కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో, "సోనార్ బంగ్లా" (బంగారు బెంగాల్) నిర్మిస్తామన్న బీజేపీ వాగ్దానాన్ని నెరవేరుస్తూనే, అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లడం ఆయన ముందున్న సవాలు.శాసనసభ పక్ష నాయకుడిగా ఎన్నికైన తర్వాత పార్టీ నాయకులను, శాసనసభ్యులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో, తమ ప్రభుత్వ విధానం "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్" (అందరితో కలిసి, అందరి అభివృద్ధి) అని సువెందు అన్నారు. ఇది బీజేపీ ప్రభుత్వాల పరిచితమైన నినాదమే అయినా, విమర్శకులు మాత్రం ఇది అమలులో స్థిరంగా ప్రతిబింబించదని తరచుగా వాదిస్తుంటారు. సువెందు ఆ నిబద్ధతను ఆచరణలో పెట్టగలరా లేదా అనేది వేచి చూడాలి.



# “అనకాపల్లి-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్”

## 17 ఏసీ బోగీలతో వారాంతపు ప్రయాణం!



ఏపీ, తెలంగాణ మధ్య కొన్నాళ్లుగా వీక్లీ స్పెషల్ గా కొనసాగుతున్న సికింద్రాబాద్ – అనకాపల్లి రైలును సౌత్ సెంట్రల్ రైల్వే రెగ్యులర్ చేసింది. ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతులు సైతం జారీ చేసింది. ఈ రైలు తన తొలి ప్రయాణాన్ని అనకాపల్లి నుంచి ఈ నెల 18న ప్రారంభించనుంది. ప్రతి సోమవారం అనకాపల్లి నుంచి, ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి రాకపోకలు సాగించనుంది. కాగా, రైలులో మొత్తం బోగీల సంఖ్య 17 కాగా, అన్నీ ఏసీవే కావడం విశేషం. ఈ రైలులో సాధారణ స్లీపర్ బోగీలు లేవు.సికింద్రాబాద్–అనకాపల్లి–సికింద్రాబాద్ వీక్లీ స్పెషల్ ట్రైన్ (07041/07042) ఇకపై వీక్లీ ఎక్స్‌ప్రెస్ (17043/17044)గా సౌత్ సెంట్రల్ రైల్వే రెగ్యులరైజ్ చేసింది. ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.సికింద్రాబాద్ - అనకాపల్లి రైలు నంబర్ 17043 ప్రతి ఆదివారం అనకాపల్లికి ప్రయాణించనుండగా అనకాపల్లి - సికింద్రాబాద్ రైలు నంబర్ 17044 ప్రతి సోమవారం సికింద్రాబాద్ బయల్దేరుతుంది.ఈ మేరకు రైళ్ల షెడ్యూల్, స్టాపుల వివరాలను సౌత్ సెంట్రల్ రైల్వే వెల్లడించింది. ఈ రైలులో మొత్తం 17కోచ్‌లు ఉండగా అన్నీ ఏసీవే కావడం గమనార్హం. 1ఏసీ కోచ్ 1, 2ఏసీ కోచ్ లు 4, 3ఏసీ బోగీలు 12 ఉన్నాయి.సికింద్రాబాద్ - అనకాపల్లి రైలు నంబర్ 17043 ప్రతి ఆదివారం రాత్రి 9గంటలకు బయల్దేరుతుంది. చర్లపల్లి, నల్లగొండ, గుంటూరు మీదుగా తెల్లవారుజామున 4.40గంటలకు విజయవాడకు చేరుతుంది. గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు మీదుగా 7.55గంటలకు రాజమండ్రి చేరుతుంది. సామల్ కోట్, అన్నవరం, తుని, ఎలమంచిలి మీదుగా సోమవారం మధ్యాహ్నం 12గంటలకు అనకాపల్లి చేరుకుంటుంది.అనకాపల్లి – సికింద్రాబాద్ రైలు నంబర్ 17044 ప్రతి సోమవారం సాయంత్రం 5.35గంటలకు బయల్దేరుతుంది. ఎలమంచిలి, తుని, అన్నవరం, సామల్?కోట్ మీదుగా ప్రయాణించి రాత్రి 10.40గంటలకు రాజమండ్రి చేరుతుంది. అక్కడి నుంచి తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ మీదుగా అర్ధరాత్రి 12.40గంటలకు విజయవాడ చేరుకుంటుంది. గుంటూరు, నల్లగొండ, చర్లపల్లి మీదుగా ఉదయం 8.40గంటలకు సికింద్రాబాద్ స్టేషన్ చేరుతుందని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది.ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రాకతో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య, ముఖ్యంగా సికింద్రాబాద్, నల్లగొండ, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి స్టేషన్లను అనుసంధానిస్తుంది. దీంతో గుంటూరు మీదుగా తిరుపతి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, అన్నవరం సత్యదేవుని ఆలయాలకు వెళ్లాలనుకునే భక్తులకు మరింత సౌకర్యవంతం కానుంది.

# అక్కడ వధూవరులు నవ్వకూడదు!

## ఈ వింత ఆచారాల గురించి తెలుసా?



పెళ్లంటే ఎంత హంగామా, హడావుడి ఉంటుందో. చుట్టాల సందడి, పిల్లల అల్లరి, పాటలు, డాన్సులు, డీజేల కోలాహలం.. ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల ఎంజాయ్‌మెంట్స్ ఉంటాయి. కేవలం సరదాలు మాత్రమే కాదు ఆ పెళ్లి వెనుక ఎన్నెన్నో సంప్రద్రాయాలు ఉంటాయి. కొన్నిసార్లు వాటి గురించి తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుక మానదు. ఇప్పుడు మీ కోసం అలాంటి రెండు సంప్రదాయల గురించి చెప్పబోతున్నాం. ఇందులో ఒక పెళ్లిలో వధూవరులు నవ్వకూడదట. ఇంకో పెళ్లిలో అసలు పెళ్లికొడుకే ఉండడట. అసలు ఈ ఆచారాలు ఏంటి? వీటి వెనుక కారణాలు ఏంటి అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.వధూవరులు నవ్వకూడదు: నార్మల్‌గా పెళ్లి తంతు మొదలైనప్పటి నుంచి పూర్తి అయ్యే వరకు ఎన్నెనో ఫొటోలు దిగుతారు. ఫొటోగ్రాఫర్స్ కూడా రకరకాల స్టిల్స్ చెబుతుంటారు. ఇక ఫొటోలు నీట్‌గా రావాలంటే వధూవరుల ఫేస్‌లో నవ్వు ముఖ్యం. కానీ ఆఫ్రికాలోని కెన్యా, కాంగోలోని కొన్ని ప్రాంతాల్లో వివాహం జరిగేటప్పుడు గానీ, ఆ తర్వాత ఫొటోలు దిగేటప్పుడు గానీ పెళ్లికూతురు, పెళ్లికొడుకు అస్సలు నవ్వకూడదట. అలాగని అదేదో సరదా కాదు సుమీ. దాని వెనక ఓ బలమైన కారణం ఉందట.అక్కడి ప్రజలు పెళ్లిని చాలా సీరియస్ వ్యవహారంగా తీసుకుంటారట. అందుకే పెళ్లి కొడుకు లేదా పెళ్లి కూతురు నవ్వితే వాళ్లకు పెళ్లంటే చిత్తశుద్ధి లేదనీ, కాబోయే పార్టనర్‌పైన గౌరవం లేదనీ భావిస్తారట. వివాహ తంతు ముగిసే వరకూ ఎంత గంభీరంగా ఉంటే, ఆ బంధం పట్ల అంత నిబద్ధతతో ఉన్నట్లు లెక్క. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని వాళ్లు ఇప్పటికీ పాటిస్తున్నారట. సంతోషంగా, సంబరంగా చేసుకునే వేడుకలో సీరియస్‌గా ఉండాలంటే ఎంత కష్టమో కదూ!

పెళ్లికొడుకు లేకుండానే వివాహం

పెళ్లి వేడుకల నిర్వహణలో ఒక్కొక్కరికి ఒక్కో సంప్రదాయం ఉంటుంది. అయితే, అసలు పెళ్లికొడుకు లేకుండానే పెళ్లి జరిగే ఆచారం గురించి మీకు తెలుసా?. గుజరాత్ రాష్ట్రం ఛోటా ఉదేపుర్ జిల్లాలోని పలు గిరిజన గ్రామాల్లో వరుడు లేకుండానే వివాహ క్రతువు నిర్వహించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోంది. అయితే, వరుడి తరఫున పెళ్లి కాని అతడి అక్క లేదా చెల్లి పెళ్లి తంతులో పాల్గొంటారట. వధువు ఊరిలోనే జరిగే ఈ సంప్రదాయ వ్యవహారాలన్నింటినీ ఆ సోదరి చేతుల మీదుగానే జరిపిస్తారు. ఊరేగింపులోనూ వరుడు ఉండడు.ఈ హడావుడి మొత్తం పూర్తి అయ్యాక, వరుడి సోదరి దగ్గరుండి మరీ వధువుని తమ ఇంటికి తీసుకెళ్తుందట. ఆ తర్వాత అందరి సమక్షంలో అక్కడ జరిగే వేడుకలో వధూవరులు వివాహ బంధంతో ఒక్కటవుతారు. ఆ ఊరి ఇలవేల్పు బ్రహ్మదేవుడి గౌరవార్థం ఎప్పటి నుంచో వాళ్లు ఈ ఆచారం పాటిస్తున్నారట. గతంలో ఇద్దరు యువకులు ఈ సంప్రదాయాన్ని ఉల్లంఘించడంతో వారి దాంపత్య బంధం ఎక్కువకాలం నిలవలేదట. అందుకే అప్పట్నుంచీ ఈ ఆచారాన్ని మరింత కట్టుదిట్టంగా అమలయ్యేలా చూస్తున్నారు ఆ గ్రామపెద్దలు.

# మట్టి కుండలు వాడుతున్నారా?

## ఈ టిప్స్ పాటిస్తే వాటర్ మస్త్ కూల్ గా ఉంటాయి!



మండే వేసవిలో చల్లచల్లని నీరు తాగుతుంటే ఆ ఫీల్ వెరే లెవల్‌లో ఉంటుంది. అందుకే మెజార్టీ పీపుల్ ఫ్రిడ్జ్ లో పెట్టిన నీటిని తాగుతుంటారు. అయితే ఆ నీరు తాత్కాలికంగా సంతృప్తిని ఇచ్చినప్పటికీ, దాహం తీరదు. మళ్లీ కాసేపటికే దాహం వేస్తుంది. అంతేకాకుండాఫ్రిజ్‌లోని నీరు తాగడం వల్ల కొంతమందికి గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. ఈ సమస్యకు పరిష్కారం అంటే మట్టి కుండలోని నీరు తాగడం. కుండలోని నీరు కేవలం చల్లగానే కాకుండా సహజమైన ఖనిజాలతో నిండి ఉంటుంది కాబట్టి ఆరోగ్యానికి కూడా మంచివి. అయితే కొన్ని సార్లు కుండలోని నీరు అంత చల్లగా ఉండవు. దీంతో మళ్లీ అందరూ ఫ్రిజ్ వైపే చూస్తుంటారు. కానీ ఈ టిప్స్? పాటించడం వల్ల కుండలోని నీరు చల్లగా అవుతాయని నిపుణులు చెబుతున్నారు. అవి ఇప్పుడు చూద్దాం.కుండలోని నీరు చల్లగా ఎలా ఉంటుంది: మట్టి కుండ ఉపరితలంపై మన కంటికి కనిపించని వేలకొద్దీ చిన్న చిన్న రంధ్రాలు ఉంటాయి. కుండలోని నీరు ఈ రంధ్రాల ద్వారా నిరంతరం బయటకు ప్రవహిస్తూ ఉంటుంది. అందుకే కుండ బయట ఎప్పుడూ కాస్త తడిగా ఉంటుంది. కుండ బయటకు వచ్చిన ఈ నీటి బిందువులు ఆవిరిగా మారడానికి కొంత వేడి అవసరమవుతుంది. ఈ వేడిని అవి కుండలోని నీటి నుంచి గ్రహిస్తాయి. ఇక కుండలోని నీటి నుంచి వేడి బయటకు వెళ్లిపోవడం వల్ల, లోపల ఉన్న నీరు క్రమంగా చల్లబడుతుంది. అయితే.. కాలక్రమేణా ఆ రంధ్రాలు మూసుకుపోవడం లేదా గాలి తగలకపోవడం వల్ల చల్లదనం తగ్గుతుంది. అందుకే ఈ చిట్కాలు పాటిస్తే కుండలోని నీరు చల్లగా అవుతాయని అంటున్నారు.కుండను కాటన్ క్లాత్‌తో చుట్టడం: నీళ్లు చల్లగా మారడానికి మట్టి కుండ చుట్టూ క్లాత్ చుట్టడం అనేది పూర్వకాలం నుంచి వస్తోన్న పద్ధతి. ఒక మందపాటి కాటన్ క్లాత్ ను నీటితో బాగా తడిపి, కుండ చుట్టూ గట్టిగా చుట్టాలి. ఇలా కుండకు క్లాత్ ను చుట్టినప్పుడు ఆ క్లాత్ లోని తేమ ఆవిరై అది కుండలోని వేడిని బయటకు లాగేస్తుంది. దీంతో నీళ్లు చల్లగా అవుతాయి. అయితే ఆ క్లాత్ ఎండిపోకుండా మధ్యమధ్యలో నీళ్లు చిలకరిస్తూ ఉండాలి. కాటన్ క్లాత్ లేకపోతే గోనె సంచిని కూడా తడిపి చుట్టుకోవచ్చు.ఇసుక తిన్నె: ఇది కూడా నీళ్లను చల్లగా ఉంచడానికి ఉపయోగించే మరో పద్ధతి. అందులో భాగంగా ఒక వెడల్పాటి పాత్రలోకి ఇసుకను పోసి, దానిని నీటితో తడపాలి. అనంతరం ఆ ఇసుకపై కుండను ఉంచాలి. ఇసుకలోని తేమ కుండలోని ఉష్ణోగ్రత పెరగకుండా అడ్డుకుంటుంది. దీంతో నీరు క్రమక్రమంగా చల్లగా మారుతుంది. అయితే ప్రతిరోజూ ఇసుకలో కొద్దిగా నీరు పోస్తూ తడిగా ఉంచడం మాత్రం మర్చిపోకూడదు.సరైన గాలి తగిలే ప్రదేశంలో ఉంచడం: మట్టి కుండ పని తీరు మొత్తం గాలి ప్రసరణపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి కిటికీ దగ్గర లేదా గాలి బాగా వీచే ప్రదేశంలో కుండను ఉంచాలి. కుండను మూలల్లో లేదా గాలి ఆడని గదుల్లో ఉంచకూడదు. గాలి బాగా తగిలినప్పుడు ఆవిరి ప్రక్రియ వేగవంతమై నీరు త్వరగా చల్లబడుతుంది.

ఇవి కూడా తప్పనిసరి:

పాత కుండతో పోలిస్తే కొత్త కుండలోని నీరు తొందరగా చల్లబడుతుంది. అయితే కొత్త కుండను వాడేముందు కనీసం 24 గంటల పాటు నీటిలో నానబెట్టడం మంచిది. దీని వల్ల అందులోని మట్టి వాసన పోవడమే కాకుండా రంధ్రాలు తెరుచుకుంటాయి.వారానికి ఒకసారి కుండను ఉప్పు లేదా గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడగాలి. అంతే కానీ ఎలాంటి సోపులు లేదా డిటర్జెంట్లు ఉపయోగించకూడదు. వీటిని వాడితే రంధ్రాలను మూసుకుపోవడంతో పాటు నీరు వాసన వచ్చే అవకాశం ఉంటుంది.కుండలోని నీరు తాగేటప్పుడు గ్లాసుతో ముంచకుండా, టాప్ ఉన్న కుండను వాడితే మంచిదంటున్నారు. దీనివల్ల నీరు కలుషితం కాదని, కుండలోని రంధ్రాలు ఎక్కువ కాలం పనిచేస్తాయని చెబుతున్నారు.

# పిల్లలు ఇష్టపడే “క్లే” - బయట కొనివ్వకుండా ఇంట్లోనే తయారు చేయండి!

వేసవిలో పిల్లలు ఎక్కువగా ఇండోర్ గేమ్స్ ఆడుతుంటారు. క్యారం, చెస్, పజిల్ గేమ్స్ లో మునిగి తేలుతుంటారు. చిన్న పిల్లలైతే బొమ్మలు, బొమ్మల తయారీ, కాగితాలతో వివిధ ఆకృతులు తయారు చేస్తూ మురిసిపోతుంటారు. చిన్న పిల్లలు ఎక్కువగా ‘క్లే’ తో బొమ్మలు తయారు చేయడంపై ఆసక్తి చూపిస్తుంటారు. ఈ క్లే స్టోర్స్ లో లభిస్తున్నా ధర ఎక్కువ కావడం, పైగా రసాయనాలతో తయారు చేయడంతో పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంటాయి. క్లే తో బొమ్మలు చేస్తూ తిరిగి అదే చేతితో తినుబండారాలు తింటుంటారు. ఈ క్రమంలో రసాయనాల వల్ల హాని తలపెట్టే అవకాశం ఉంది.

మెరిసేదంతా బంగారం కాదండీ! – ఆభరణాలు కొనేటప్పుడు ఈ టిప్స్ పాటిస్తే బెస్ట్?!

అందుకే ఇంట్లో లభించే పదార్థాలతో మీరే స్వయంగా మీ పిల్లల కోసం క్లే తయారు చేయండి. ఇలా కాస్త సమయం కేటాయించి పిల్లలతో కలిసి క్లే తయారు చేసి పెట్టారంటే వారికి డబ్బు పొదుపు మంత్రంతో పాటు, నైపుణ్యాలు కూడా నేర్పించే అవకాశం ఉంటుంది. తమ కోసం మీరు సమయం కేటాయించడంపై ప్రేమాభిమానాలు కూడా పెరుగుతాయి. క్లే తో బొమ్మలు చేయడం చాలా బాగుంటుమది. కొత్త ఉత్సాహాన్నిస్తుంది. ఇంకెందుకు ఆలస్యం సింపుల్?గా ఇంట్లోనే ఇలా క్లే తయారు చేసి పెట్టండి.

కావల్సిన పదార్థాలు :

మైదా పిండి – 1 కప్పు,ఉప్పు – అర కప్పు,నిమ్మరసం – 1 స్పూన్,లేదా వెనిగర్ – 1 స్పూన్,నూనె – 1 స్పూన్,ఫుడ్ కలర్స్ – కొద్దిగా నీళ్లు – 1 కప్పు

**తయారీ విధానం :**

ముందుగా ఓ గిన్నెలో మైదా పిండి తీసుకోవాలి. అందులోనే ఉప్పుతో పాటు మీకు కావల్సిన రంగు ఫుడ్ కలర్ కలపాలి. ఆ తర్వాత నిమ్మరసం, నూనె, నీళ్లు పోసి ఉండలు లేకుండా విస్కర్?తో బాగా కలుపుకోవాలి.ఐదారు నిమిషాల పాటు బాగా బీట్ చేస్తూ చిక్కటి మిశ్రమంలా వచ్చే వరకు బాగా కలపాలి. ఆ తర్వాత స్టవ్ వెలిగించి నాన్ స్టిక్ కడాయి పెట్టుకుని బీట్ చేసుకున్న క్లే మిశ్రమాన్ని పోసుకోవాలి. తక్కువ మంటపై కలుపుతూ ఉడికించాలి.నాన్? స్టిక్ కడాయి అయితే పిండి అడుగంటకుండా, అతుక్కుపోకుండా ఉంటుంది.గరిటెతో కలుపుతూ ఉడికిస్తుంటే అది దగ్గరపడి ముద్దలా, క్రీమీగా తయారవుతుంది. ఇలా పిండి కడాయికి అంటుకోకుండా విడిపోయే వరకు కలుపుతూ ఉడికించుకుంటే చాలు! ఆ తర్వాత స్టవ్ కట్టేసి పక్కన పెట్టాలి.ముద్ద చల్లారిన తర్వాత మెత్తగా అయ్యే వరకు చేతులతో కలపాలి. అంతే! క్లే రెడీగా ఉంటుంది. మీ పిల్లలు ఆడుకోవడానికి హోమ్ మేడ్ క్లే రెడీ.ఇది నెలల తరబడి నిల్వ ఉంటుంది. ఒకవేళ గట్టిపడితే కొన్ని నీళ్లు చల్లి మెత్తగా చేసుకోవచ్చు.క్లే తయారు చేస్తున్న సమయంలో పిల్లలు దూరంగా ఉండాలి. పెద్దలు మాత్రమే స్టవ్ ఉపయోగించాలి.



Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.